WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 261 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | మంగళవారం 23 సెప్టెంబర్ | వెల : 2-00

# ఏఐతో ప్రజా సమస్యల పరిష్కారం




- రెండేళ్లలో ఏపీ బ్రాండ్ క్వాంటమ్ కంప్యూటర్
- క్వాంటమ్ వ్యాలీగా రాష్ట్రం
- టెక్నాలజీ అంటే నాకెంతో ఇష్టం
- సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో
- నాతో పోటీ పడే సీఎం దేశంలో లేరు
- ఈ మాట ఎస్ఎం కృష్ణ కూడా చెప్పేవారు
- క్వాంటమ్ వ్యాలీతో ఏపీకి పేరొస్తుంది
- సెమీ కండక్టర్స్‌లోకీ అడుగుపెడుతున్నాం

విశాఖపట్నం, స్వర్ణసాగరం

రెండేళ్లలో రాష్ట్రంలో క్వాంటమ్ కంప్యూటర్‌ను తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో ఆరేడు దేశాలు మాత్రమే క్వాంటమ్ కంప్యూటింగ్‌లో ఉన్నాయని అన్నారు. భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఐటీ, సమాచార శాఖ విశాఖపట్నంలోని - మిగతా3లో



## రష్యా 'ఎస్-400'.. వచ్చే ఏడాదికి డెలివరీ పూర్తి!

- "భారత్‌కు అయిదు ఎస్-400 ట్రయంఫ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌లను సరఫరా చేసే ఒప్పందాన్ని రష్యా 2026లో పూర్తి
- ఈ సంఖ్యపై భారత్ స్పష్టత ఇవ్వాల్సి ఉంది
- రష్యా నుంచి ఎస్-400 కొనుగోలుపై అగ్రరాజ్యం నుంచి ఒత్తిడి ఎదురైనా భారత్ వెనకడుగేయలేదు.
- రక్షణ వర్గాలను ఉటంకిస్తూ రష్యన్ మీడియాలో ఈమేరకు కథనం

2

## వస్త్రం.. వ్యర్థం కారాదు



2

- దేశంలో ఏటా 7,800 కిలో టన్నుల వ్యర్థాలు
- భారతీయుల తలసరి వస్త్ర వ్యర్థాలు 5 కిలోలు
- రీసైక్లింగ్, పునర్వినియోగం వాటా చాలా తక్కువ
- వృథా అరికడితేనే కాలుష్య నియంత్రణ సాధ్యం

# జీఎస్టీలో కొత్త సంస్కరణలు విప్లవాత్మక అడుగు



- సాధారణ ప్రజలకు మేలు
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్
- జీఎస్టీ సంస్కరణలు సరళమైన పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగు
- వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు దోహదపడతాయి

అమరావతి, స్వర్ణసాగరం

దేశంలో జీఎస్టీ (వస్తు సేవల పన్ను) కొత్త శ్లాబులు సోమవారం నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. జీఎస్టీ సంస్కరణలు సరళమైన, పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగుగా అభివర్ణించారు. దీనివల్ల సాధారణ ప్రజలకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్'లోని తన ఖాతాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పోస్టు చేశారు. 'జీఎస్టీ సంస్కరణలు సరళమైన పారదర్శకమైన పన్ను వ్యవస్థ దిశగా వేసిన విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు దోహదపడతాయి. ప్రాథమికంగా కొన్ని ఫిర్యాదుల నిర్వహణలో లోపాలు ఉండవచ్చు. కానీ ఇది ఒక ప్రక్రియ. దీని ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరుకుంటాయని ఆశిస్తున్నాను. ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి.. మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది' అంటూ పేర్కొన్నారు.

## పీసీబీని అడ్డుపెట్టుకుని లబ్ధి పొందాలనుకునే వారితో జాగ్రత్త



- సంస్థపై సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వండి
- అటవీశాఖ ముఖ్య కార్యదర్శికి పవన్ కల్యాణ్ ఆదేశం
- గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలే జరిగాయని గుర్తు చేశారు




## స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి

- జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ప్రధాని మోదీ లేఖ
- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైంది
- "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి
- రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది.
- ఈశాన్య రాష్ట్రాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం: మోదీ
- ప్రతి అభివృద్ధి పనినీ గాలికి వదిలేయడం కాంగ్రెస్‌కు అలవాటు

2

# నెలకోసారి పొలంబాట పట్టండి



- ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి సూచన
- వచ్చే నెల నుంచే కార్యాచరణ అమలు
- రైతులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలి
- ఉపగ్రహ ఆధారిత భూసార పరీక్ష చేసి ఉచిత సూక్ష్మపోషకాలిస్తాం
- త్వరలో నేనూ అన్నదాతల్ని కలుస్తా : శాసనసభలో చంద్రబాబు

అమరావతి, స్వర్ణసాగరం

ప్రతి శాసనసభ్యుడు వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని.. అక్టోబరు నుంచి కనీసం నెలకో రోజు పొలాలకు వెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. పొలాల్లో రైతులతో మాట్లాడటంతో పాటు వారి సమస్యలు వినాలని.. పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. త్వరలో తాను కూడా కొన్ని కార్యక్రమాలు రూపొందించుకుని రైతుల్ని కలుస్తానని పేర్కొన్నారు. శాసనసభలో సోమవారం 'వ్యవసాయం'పై లఘు చర్చలో భాగంగా అనుబంధ శాఖలపై ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, రైతు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రతి ఎమ్మెల్యే అన్నదాతలను కలిసి వివరించాలి' అని సూచించారు. 'అన్నదాతా సుఖీభవ-పీఎం కిసాన్ కింద ఏడాదికి రూ.20,000 ఇస్తున్నాం. తొలివిడతగా రూ.7,000 జమ చేశాం. మిగిలిన మొత్తాన్ని విడతల వారీగా ఇస్తాం. ఉపగ్రహ ఆధారిత భూసార పరీక్షలు చేసి.. ఉచితంగా సూక్ష్మపోషకాలు - మిగతా3లో

## రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ సంబరాలు

- సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యాచరణ ప్రకటించిన సీఎం
- దసరా నుంచి దీపావళి వరకు 4 వారాలు.. 65 సమావేశాలు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# వస్త్రం.. వ్యర్థం కారాదు

మనదేశంలో దుస్తుల వినియోగంతోపాటు.. వ్యర్థాలూ పెరిగిపోయాయి. సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) నివేదిక ప్రకారం.. ప్రపంచ వాణిజ్యంలో కీలకపాత్ర పోషిస్తున్న వస్త్ర పరిశ్రమ కాలుష్యకారక పరిశ్రమల్లోనూ ఒకటిగానూ ఎదిగింది! ఏటా ప్రపంచ వ్యాప్తంగా 9.2 కోట్ల టన్నుల టెక్స్‌టైల్ వ్యర్థాలు పోగుపడుతున్నాయి. వీటిలో కేవలం 12%-%15 శాతం మాత్రమే రీసైక్లింగ్‌కు వెళ్తున్నాయి. వాటిలో కూడా ఒక శాతమే కొత్త దుస్తులుగా రీసైకిల్ అవుతున్నాయి. మనదేశంలోనూ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు.

**ఓ 15%-%20 ఏళ్ల కిందటి మాట...**

ఒక కుటుంబం సంక్రాంతి లేదా దసరాకి కొత్త బట్టలు కొనేవారు లేదా కుట్టించుకునేవారు. మళ్లీ కొత్త బట్టలు అంటే పుట్టినరోజుకే. వాటిని కూడా ఎంతో అపురూపంగా వాడేవారు.

**కానీ ఇప్పుడు...**

ప్రతి పండుగకూ షాపింగ్. వారాంతాల్లో షాపింగ్. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటివి బిగ్ సేల్ పెడితే షాపింగ్. బోరు కొడితే షాపింగ్. ఫాస్ట్ ఫ్యాషన్, అల్ట్రా ఫాస్ట్ ఫ్యాషన్ వంటి ధోరణుల వల్ల.. తక్కువ ధరలో లేటెస్ట్ ఫ్యాషన్లు, వాటి నకళ్లు ఉన్న దుస్తులు మార్కెట్లోకి వెల్లువెత్తుతున్నాయి. సహజంగానే ఇవి అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నాయి. సమస్య కొనడంతోకాదు.. ఎక్కువగా కొనడం, ఎక్కువ కాలం వాటిని వాడకపోవడం వల్ల వస్తోంది!

**వస్త్ర వ్యర్థాలు**

సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సైన్స్, టెక్నాలజీ అండ్ పాలసీ (సీఎస్‌టీఈపీ) అధ్యయనం ప్రకారం.. దేశంలో పొడి మునిసిపల్ ఘన వ్యర్థాల్లో ప్లాస్టిక్, నిర్మాణ వ్యర్థాల తరవాత మూడో స్థానాన్ని ఆక్రమించింది టెక్స్‌టైల్ రంగమే. ఏటా దీని ద్వారా ఉత్పత్తవుతున్న వ్యర్థాలు సుమారు 7,800 కిలో టన్నులు.

ప్రపంచ కర్బన ఉద్గారాల్లో ఫ్యాషన్ ఉత్పత్తుల వాటా దాదాపు 10 శాతం. యూరోపియన్ యూనియన్ మొత్తం ఉద్గారాల కంటే ఇది ఎక్కువ. మనదేశంలో సగటున ఒక వ్యక్తి వల్ల ఏటా 5 కిలోల వస్త్ర వ్యర్థాలు ఉత్పన్నమవుతున్నాయి.

**కాటన్ టీషర్టు.. జీన్స్ ప్యాంటు**

ఒక కాటన్ టీ షర్ట్ మన ఒంటిమీదకు రావాలంటే.. సుమారు 2,700 లీటర్ల నీరు ఖర్చవుతుంది. అంటే సగటు మనిషి సుమారు 90 సార్లు స్నానం చేయొచ్చన్నమాట. ఒక జీన్స్ ప్యాంట్ తయారీకి 7,600 లీటర్ల నీళ్లు కావాలి.

**4.5 కోట్ల మంది**

దేశంలో టెక్స్‌టైల్ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నవారు సుమారు 4.5 కోట్లమంది. పరోక్షంగా మరో 10 కోట్లకు పైగా ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. జీడీపీలో ఈ రంగ వాటా 2.3 శాతం.

**వినిమయం తర్వాతే ఎక్కువ**

ఫ్యాషన్ రంగంలో వినూత్న ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు పనిచేసే 'ఫ్యాషన్ ఫర్ గుడ్' 2022 నివేదిక ప్రకారం.. టెక్స్‌టైల్ వ్యర్థాలు 3 రకాలు.

తయారీ సమయంలో వచ్చేది 42%

వినిమయం తరవాత వచ్చేది 51%

దిగుమతులు7%

**రీసైక్లింగ్ తక్కువే**

ప్రస్తుతం మనదేశంలోని టెక్స్‌టైల్ వ్యర్థాల్లో 59 శాతం పునర్వినియోగం, రీసైక్లింగ్ వంటి ప్రక్రియల ద్వారా మళ్లీ పరిశ్రమకు చేరుతున్నాయి. ఇందులో 34 శాతాన్ని మరమ్మతులు చేసి, కొత్త ఉత్పత్తులుగా మారుస్తున్నారు. కేవలం 25 శాతమే దారాలుగా రీసైకిల్ అవుతోంది. మిగతా 41 శాతంలో.. 5 శాతాన్ని ఇటుక బట్టీలు, బాయిలర్లలో కాల్చేందుకు వినియోగిస్తున్నారు. 17 శాతం వ్యర్థాల్లో చేరుతోంది. 19 శాతం.. తక్కువ విలువ, నాణ్యత గల వస్తువులుగా రూపాంతరం చెందుతోంది.

**'మ్యాన్ మేడ్' ప్రమాదకరం**

టెక్స్‌టైల్ ఫైబర్లు రెండు రకాలు. ఒకటి.. సిల్కు, కాటన్ వంటి సహజ ఫైబర్లు, రెండోది పాలిస్టర్, నైలాన్ వంటి మ్యాన్ మేడ్ ఫైబర్లు (ఎమ్ఎమ్ఎఫ్). ఇంటర్నేషనల్ కాటన్ అడ్వైజరీ కమిటీ (ఐసీఏసీ) నివేదిక ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా చూస్తే 100లో 72 పాళ్లు ఎమ్ఎమ్ఎఫ్‌లే. వీటి ఉత్పత్తిలో చైనా, భారత్ తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి. మన్నికబీ మరకలు, ముడతలు పడకుండా ఉండటం, తయారీ వేగంగా, తక్కువ ధరతో చేయడం వంటి కారణాల వల్ల సింథటిక్ ఫైబర్ల వాడకం పెరుగుతోంది. కానీ ఇవి పర్యావరణానికి మంచివి కావు. మైక్రోప్లాస్టిక్స్‌ను విడుదల చేస్తాయి. దుస్తుల తయారీలో డైయింగ్ ప్రక్రియ, రంగురంగుల దుస్తుల నుంచి వచ్చే రసాయనాలు.. కాలుష్యానికి కారణమవుతాయి.

**ఏం చేయొచ్చు**

దుస్తులు కొనేటప్పుడు.. ముఖ్యంగా పండుగ సీజన్లో ఒకటికి రెండుసార్లు ఆలోచించండి. ఎక్కువ కొనేసి తక్కువసార్లు వాడేసి పారేయకండి.

పాతవీ, చిరిగిపోయిన దుస్తులతో పాత సామాన్లు కొనొచ్చు. లేదంటే ఇంట్లోని పనివాళ్లకు లేదా చుట్టుపక్కల పేదలకు లేదా వాటిని సేకరించే ఎన్జీఓలకు ఇవ్వొచ్చు. వాడేసిన, చిరిగిపోయిన జీన్స్ ప్యాంట్లు, టీషర్టులతో ఇంట్లోకి బొమ్మల్లాంటి రకరకాల అలంకరణ వస్తువులు తయారుచేయవచ్చు. యూట్యూబ్, సోషల్ మీడియాలో ఇలాంటి విభిన్న డిజైన్లకు సంబంధించి బోలెడన్ని వీడియోలు ఉంటాయి. వాటిని చూసి సరికొత్త వస్తువులు రూపొందించవచ్చు.

చెప్పాలంటే.. ఇలా విభిన్నంగా వాడకాన్ని చెప్పేవి కూడా సరికొత్త వ్యాపార ఆలోచనలే. వీటితోనూ డబ్బు సంపాదించవచ్చు.

# మూడు విడతల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు

పాట్నా: బిహార్ అసెంబ్లీ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించే ఆలోచనలో ఎన్నికల కమిషన్ ఉన్నట్టు సమాచారం. ఈనెల 28న ఛట్‌పూజ ముగిసిన అనంతరం ఎన్నికలు నిర్వహించనుందని, నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకూ మూడు విడతల్లో ఎన్నికలు జరుగవచ్చని కథనాలు వెలువడుతున్నాయి. బిహార్ ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ గడువుకు ముందే ఎన్నికల ప్రక్రియ ఈసీ పూర్తి చేయాల్సి ఉంది. ఎన్నికల సన్నాహకాలు, తుది ఓటర్ల జాబితాపై సమీక్ష కోసం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వచ్చే వారంలో బిహార్‌లో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితాను ఈసీ ప్రచురించనుంది. కాగా, ఎన్నికల కమిషన్ ఇటీవలే పూర్తి చేసిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బిహార్‌లో రాజకీయ వేడి రగిలింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్లను ఈసీ తొలగించింది. నిజమైన ఓటర్లను తొలగించేందుకే ఈసీ ఈ చర్య చేపట్టిందని విపక్ష 'ఇండియా' కూటమి తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30న ప్రచురితమయ్యే తుది ఓటర్ల జాబితాలో ఎలాంటి అక్రమాలు జరిగినట్టు గుర్తించినా మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తామని సుప్రీంకోర్టు గత వారంలో హెచ్చరించింది.



బిహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతల్లో జరగడం కొత్త కాదు. 2020లోనూ మూడు విడతలుగా పోలింగ్ నిర్వహిం చారు. అక్టోబర్ 28న 71 సీట్లకు పోలింగ్ జరుగగా, నవంబర్ 3న 94 నియోజకవర్గాల్లోనూ, నవంబర్ 7న 78 నియోజకవర్గాల్లోనూ పోలింగ్ జరిగింది. నవంబర్ 10న ఫలితాలు ప్రకటించారు. 2015లో ఐదు విడతలుగా ఎన్నికలు జరిగాయి. ఈఏడాది కూడా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ ఎన్డీయే, 'ఇండియా' కూటముల మధ్యే ఉంది. ఎన్డీయేలో బీజేపీ, జనతాదళ్ (యునైటెడ్), లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) భాగస్వాములుగా ఉన్నాయి. విపక్ష కూటమిలో రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్జేడీ), కాంగ్రెస్, వామపక్షాలు ఉన్నాయి.

# ఢాకాలో డెంగ్యూ దడ..
# ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాలు

ఢాకా: బంగ్లాదేశ్‌ను డెంగ్యూ వ్యాధి పట్టిపీడిస్తోంది. దేశవ్యా ప్తంగా అంతకంతకూ పెరుగుతున్న కేసులు, మరణాలు సంఖ్య ప్రభుత్వానికి దడ పుట్టిస్తోంది. దేశంలో డెంగ్యూ కారణంగా ఒక్క రోజులో రికార్డు స్థాయి మరణాల సంఖ్య నమోదైంది. దీర్ఘకాలిక రుతుపవన పరిస్థితులు, దోమల విజృంభణ కారణంగా డెంగ్యూ వ్యాప్తి మరింత తీవ్రమవుతున్నదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముందస్తుగా గుర్తించడం, సకాలంలో చికిత్స తీసుకోవడం, నిలిచిపోయిన మురుగు నీటిని తొలగించడం ద్వారా డెంగ్యూను తరిమికొట్టవచ్చని వారు సూచిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో డెంగ్యూ కారణంగా గడచిన 24 గంటల్లో 12 మంది మృతిచెందారు. రాజధాని ఢాకాలో కొత్తగా 700 కేసులు నమోదయ్యాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ తెలిపింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు, దేశవ్యాప్తంగా 179 డెంగ్యూ బారిన పడి మృతిచెందగా, 42 వేల మంది డెంగ్యూ బారిన పడ్డారని పేర్కొంది. అధిక సంఖ్యలో పిల్లలు డెంగ్యూ బారినపడి ఆస్పత్రులకు వస్తున్నారని వైద్యాధికారులు చెబుతున్నారు. బాధితులలో చాలామంది అధిక జ్వరం, దద్దుర్లు, తీవ్రమైన నిర్జలీకరణతో బాధపడుతున్నారు. ఇటువంటి సందర్భాల్లో నిర్లక్ష్యం తగదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్



ఎబిఎం అబ్దుల్లా తెలిపారు. 2023లో దేశంలో డెంగ్యూ కారణంగా రెండువేల మంది మరణించారు. మూడు లక్షల21వేల మందికి పైగా జనం వ్యాధి బారిన పడ్డారు. డెంగ్యూ వైరస్ సాధారణంగా మధ్య , దక్షిణ అమెరికా, ఆఫ్రికా, ఆసియాలోని కొన్ని ప్రాంతాలు, పసిఫిక్ దీవులతో సహా ఉష్ణమండల ప్రాంతాలలో కనిపిస్తుంది. డెంగ్యూ జ్వరం లక్షణాలు దోమ కాటు తర్వాత నాలుగు నుండి 10 రోజుల తర్వాత కనిపిస్తాయి. దోమ కాటు బారినపడకుండా ఉండటమే డెంగ్యూ నివారణకు ఉత్తమమార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

## స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి

దిల్లీ

జీఎస్టీ సంస్కరణలపై దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ లేఖ విడుదల చేశారు. నేటినుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ పొదుపు ఉత్సవం' మొదలైందని పేర్కొన్నారు. "తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు ప్రజల్లో పొదుపును పెంచుతాయి. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈ తదితర అన్ని వర్గాలకు నేరుగా లబ్ధి చేకూరుతుంది. ఆర్థిక వృద్ధితోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయి. ప్రతి రాష్ట్రం పురోగతిని వేగవంతం చేస్తాయి. శ్లాబుల తగ్గింపు వంటి సంస్కరణలతో ఆర్థిక వ్యవస్థ సరళీకృతం, వ్యాపార నిర్వహణ సులభతరం కానున్నాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "కొన్నేళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఆదాయపు పన్నును రూ.12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ సంస్కరణలతో ఈ ఒక్క ఏడాదే ప్రజలకు రూ.2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుంది. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు స్వయం సమృద్ధి బాటలో నడవడం తప్పనిసరి. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయి. స్వదేశీ తయారీ ఉత్పత్తులే విక్రయించాలని దుకాణదారులకు నా విజ్ఞప్తి. స్వదేశీ ఉత్పత్తులే కొనాలి.. విక్రయించాలి. పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి" అని ప్రధాని మోదీ

**ఈశాన్య రాష్ట్రాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం: మోదీ**

ఈటానగర్, అగర్తల: కష్టంగా ఉన్న ప్రతి అభివృద్ధి పనినీ గాలికి వదిలేయడం కాంగ్రెస్‌కు ఉన్న సహజ సిద్ధమైన అలవాటని ప్రధాని మోదీ ఆరోపించారు. ఆ పార్టీకి ఉన్న ఈ అలవాటు ఈశాన్య రాష్ట్రాలకు గణనీయంగా హాని కలిగించిందని ఆయన అన్నారు. మోదీ సోమవారం అరుణాచల్ ప్రదేశ్‌లో రూ.5,125.37 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా ఈటానగర్‌లోని ఇందిరాగాంధీ పార్కు నుంచి ఆయన వర్చువల్ పద్ధతిలో షియోమి జిల్లాలో రెండు భారీ జల విద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్‌లో ఒక కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శరన్నవరాత్రులు ప్రారంభమైన నాడే జీఎస్టీ సంస్కరణలు అమలు కావడాన్ని "డబుల్ బొనాంజా"గా అభివర్ణించారు. ఈశాన్య ప్రాంతాల్ని దిల్లీలో కూర్చొని అభివృద్ధి చేయడం సాధ్యం కాదని తనకు తెలుసునని, అందుకే తాను 70 సార్లు ఈ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించడంతోపాటు తన మంత్రుల్ని, అధికారుల్ని పలుమార్లు పంపానని ప్రధాని పేర్కొన్నారు.

## శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్
## హాస్పిటల్ నందు నిర్వహించిన వాక్‌థాన్



**రేణిగుంట స్వర్ణసాగరం సెప్టెంబర్ 22**

శ్రీ బాలాజీ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, రేణిగుంట, తిరుపతిలో ఔషధ భద్రతపై అవగాహన వాక్‌థాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ డా. శివానంద్ ఎం. దొడమణి, మెడికల్ సూపరింటెండెంట్ డా. జె. వీరస్వామి, డైరెక్టర్ హెచ్ ఆర్ డా.ఎం.నాగరాజు, వైస్-ప్రిన్సిపాల్ డా. మాధవ్, జేఈఓ డా. నవీన్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వైద్యులు, అధ్యాపకులు, నర్సులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఔషధాల సరైన వినియోగం, భద్రత, ఫార్మకోవిజిలెన్స్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## సౌభాగ్య లక్ష్మి అవతారంలో
## భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు



**ఐరాల సెప్టెంబర్ 22 స్వర్ణసాగరం**

ఐరాల,సౌభాగ్య లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. నిర్వాహకులు శ్రీమతి శారద అండ్ కే.సి. విజయానంద్ రెడ్డి, యల్లంపల్లి, కే ప్రతాప్‌రెడ్డి సన్ కృష్ణ మూర్తిరెడ్డి, మట్టపల్లి గ్రామస్తులు, వైయస్ గేట్ సోమవారం దేవస్థానం నందు దేవి దసరా నవరాత్రి ఉత్సవాలులో భాగంగా ఉదయం ధ్వజారోహణంతో కార్యక్రమం ప్రారంభించి అమ్మవారి కార్యక్రమాలను ప్రారంభించారు అమ్మవారు సౌభాగ్య లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి అమ్మవారికి హారతులు పట్టి వైభవంగా పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మట్టపల్లి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు, పంచాయతీ ప్రజలు పరిసర ప్రాంత గ్రామస్తులు తదితరులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో
## భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

**కాణిపాకం, స్వర్ణసాగరం సెప్టెంబర్ 22**



కాణిపాకం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. కాణిపాకం సోమవారం శ్రీ కాళికాంబా దేవి దేవస్థానం నందు దేవి దసరా నవరాత్రి ఉత్సవాలులో భాగంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి అమ్మవారికి హారతులు పట్టి వైభవంగా పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాణిపాకం పంచాయతీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, పంచాయతీ ప్రజలు పరిసర ప్రాంత గ్రామస్తులు తదితరులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# నెలకోసారి పొలంబాట పట్టండి

-మొదటిపేజీ తరువాయి

అందిస్తాం. తద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తాం. రైతు బజార్లలో సహజసేద్యం స్టాల్స్ ఏర్పాటు చేస్తాం. మొబైల్ రైతుబజార్లకు ప్రాధాన్యం ఇస్తాం' అని వివరించారు. ఆయన చెప్పిన మరికొన్ని అంశాలివి..

**అవసరమైతే పొలం వద్దకే యూరియా సరఫరా**

పరిమితికి మించి యూరియా వాడకంతో నేల ఆరోగ్యం దెబ్బతింటోంది.

పశువుల మేతకూ యూరియా ఎక్కువ వేస్తున్నారు. దానివల్ల పాలు కలుషితమవుతున్నాయి.

ఆధార్ ద్వారా పైరుకు ఎంత అవసరమో అంతే పొలం వద్ద అందిస్తాం.

యూరియా వాడకం తగ్గిస్తే బస్తాకు రూ.800 వరకు ఇస్తాం.

ధర తగ్గితే పంటలు కొని ఆదుకుంటున్నాం

ఎన్నడూ లేని విధంగా ఉల్లికి హెక్టారుకు రూ.50,000 పరిహారమిస్తున్నాం.

కోకో రైతుకు కిలోకు రూ.50 చొప్పున రూ.12 కోట్ల సాయం అందించాం.

రూ.194 కోట్లతో మామిడి కొనుగోలు చేశాం. కిలోకు రూ.4 చొప్పున రైతుకిచ్చాం.

ధాన్యం రైతులకు వైకాపా ప్రభుత్వం బకాయి పెట్టిన రూ.1,670 కోట్లు చెల్లించాం.

రూ.1.43 కోట్లతో టమాటా కొని రైతుబజార్లలో విక్రయించాం.

రూ.12,857 కోట్లతో ధాన్యం కొనుగోలు చేశాం.

25,187 మందికి రూ.60 కోట్లతో రాయితీపై యంత్రపరికరాలిచ్చాం.

875 కిసాన్ డ్రోన్లు అందించాం.

ఉద్యాన సాగులో 20% వృద్ధికి కార్యాచరణ

ఉద్యాన పంటల సాగులో 20% వృద్ధి లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాం. సూక్ష్మ, తుంపర సేద్యంలో రూ.800 కోట్లు ఖర్చు పెడితే.. రూ.8,000 కోట్ల లాభం వచ్చింది.

కూటమి ప్రభుత్వం వచ్చాక రాయలసీమలో రైతులందరికీ 90% రాయితీపై ఇస్తున్నాం.

ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% రాయితీపై పరికరాలిస్తున్నాం.

రిజిస్టర్ చేసుకుంటే జోన్‌తో సంబంధం లేకుండా విద్యుత్తు రాయితీ

ట్రంప్ దెబ్బకు మన రొయ్య విలవిల్లాడుతోంది.

టారిఫ్ (59.71%) ప్రభావం తీవ్రంగా ఉంది.

రూ.25,000 కోట్ల మార్కెట్‌ను దెబ్బతీసింది.

రిజిస్టర్ చేసుకున్న రైతులందరికీ జోన్‌తో సంబంధం లేకుండా యూనిట్ విద్యుత్తు రూ.1.50కే ఇస్తాం.

ఏడాదికి రూ.1,000 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుంది.

దాణా ధర కిలోకు రూ.6 తగ్గించాం. విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లకూ రాయితీలిస్తున్నాం.

ఆక్వాలో స్థానిక వినియోగం పెంచాలి. సీవీడ్‌ను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం.

రైతులు సన్న రకాల వరి సాగుపై దృష్టి పెట్టాలి.

ప్రజలు వినియోగించని ధాన్యం ఆల్కహాల్ తయారీకి వెళ్తోంది.

నేను రోజూ ఒక పూట తప్పనిసరిగా చేపలు/రొయ్య తింటున్నా. మీరూ వాటిని తింటే ఎక్కువ ప్రొటీన్ లభిస్తుంది. కోడి మాంసం కంటే వీటిలో ఎక్కువ ప్రొటీన్ ఉంటుంది. దేశం, రాష్ట్రంలో ఆక్వా ఉత్పత్తుల వినియోగం పెంచేలా చర్యలు తీసుకుంటాం. వారంలో ఒకసారి కళాశాలలు, పాఠశాలల్లో ఒకరోజు అందించే ఆలోచన చేస్తున్నాం. నేను తరచూ ఐటీ గురించి మాట్లాడుతున్నానని అందరూ అనుకుంటారు.. కానీ నేను చేసిన పనులన్నీ రైతులకు ఉపయోగపడేవే. నీరు–మీరు, నీరు–చెట్టు, కాంటూరు తవ్వకాలు, నీటిసంరక్షణ పనులు, సాగునీటి సంఘాలు, కాల్వల నిర్మాణంపై ఎంతో శ్రద్ధ పెట్టా. నా రాజకీయ జీవితంలో ఎక్కువ సమయం పెట్టింది వ్యవసాయానికి సంబంధించిన సాగునీటి రంగం పైనే.. వ్యవసాయాన్ని లాభసాటిగా తయారు చేయడమే లక్ష్యంగా అక్టోబరు నుంచి మరిన్ని ప్రణాళికలు అమలు చేస్తాం.

వైకాపా నేతలు నోరుందని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారు.. ఎరువులివ్వడం లేదంటూ బాధ్యత లేకుండా రైతులను రెచ్చగొడుతున్నారు. అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు.

# ఏఐతో ప్రజా సమస్యల పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

ఓ హోటల్‌లో సోమవారం ప్రారంభించిన రెండు రోజుల 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సుకు ఆయన హాజరై ప్రసంగించారు. 'సివిల్ సర్వీసెస-డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ సదస్సులో ప్రసంగించారు. భారతదేశంలో టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకోవడంలో తనతో పోటీ పడే ముఖ్యమంత్రి ఎవరూ లేరన్నారు. ఇదే మాట మాజీ సీఎం దివంగత ఎస్ఎం కృష్ణ కూడా అనేవారు. "ప్రజలకు సేవలు అందించడంలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ చాలా కీలకమైన పాత్ర పోషిస్తుంది. ప్రభుత్వ శాఖల ద్వారా పౌర సేవలు అందించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా బాగా ఉపయోగపడుతుంది. సమాచార సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన పార్టీగా తెలుగుదేశం చరిత్ర పుటల్లో నిలిచిపోతుంది. తొలుత ఈ–సేవ, ఆ తరువాత మీ–సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు సేవలు అందించాం. ఇప్పుడు మన మిత్ర ద్వారా 751 సేవలు వాట్సాప్ ద్వారానేఅందించడానికి ఏర్పాట్లు చేశాం. ప్రధాని మోదీ 'ఆత్మనిర్భర్ భారత్' అంటూ స్వదేశీ తయారీని ప్రోత్సహిస్తున్నారు. దీనిని అన్ని రంగాలకు విస్తరిస్తాం. పెద్దఎత్తున స్వదేశీ బ్రాండ్లు తయారుచేసి ప్రపంచ దేశాలకు అందించాలని పిలుపునిస్తున్నాను. ఏపీ ప్రభుత్వం 'సంజీవని' పేరుతో ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులు తయారు చేస్తోంది. దీన్ని మొదట ఏపీలో అమలు చేసి, ఆపై ఇతర రాష్ట్రాలకూ అందిస్తాం. 'ఒక కుటుంబం.. ఒక పారిశ్రామికవేత్త నినాదం'తో ముందుకు వెళుతున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ల ద్వారా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం ఇస్తాం" అని వెల్లడించారు.

**సంస్కరణలతో భారీ రాబడి: కేంద్ర మంత్రి**

ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మార్చడానికి 2022లో ప్రారంభించిన పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్‌పీజీ) ద్వారా ఇప్పటి వరకు రూ. 33 వేల కోట్ల ఆదాయం (ఎలక్ట్రానిక్స్ తుక్కు విక్రయం) వచ్చిందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ చెప్పారు. ఆ ఆదాయం మూడు స్పేస్ మిషన్ల బడ్జెట్‌కు సమానమన్నారు. జాతీయ ఈ–గవర్నెన్స్–2025 సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ–గవర్నెన్స్‌లో ఉత్తమ విధానాలు అనుసరించిన కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి సంస్థలు, గ్రామ పంచాయతీలు, విద్య, పరిశోధన సంస్థలకు ఆయన అవార్డులు ప్రదానం చేశారు. ఆరు విభాగాల్లో 10 స్వర్ణ, 6 రజత పతకాలు, మూడు జ్యూరీ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ప్రసంగిస్తూ.. "ప్రభుత్వ కార్యాలయాల్లో చెత్తను తరలించడం వల్ల ఏడు లక్షల చ.మీ. స్థలం వినియోగంలోకి వచ్చింది. రాత్రిపూట పారిశుధ్య పనులు నిర్వహించడానికి అవుట్ సోర్సింగ్ విధానాన్ని చంద్రబాబే ప్రారంభించారు. 25 ఏళ్లుగా విశాఖతో నాకు అనుబంధం ఉంది. అప్పటికీ ఇప్పటికీ ఎంతో అభివృద్ధి కనిపిస్తోంది. భోగాపురం కేవలం అంతర్జాతీయ విమానాశ్రయంగానే కాకుండా ప్రపంచంలోనే ఉత్తమమైనదిగా ఉండాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. శ్రీహరికోటలో అదనపు లాంచ్ ప్యాడ్‌కు ఏర్పాట్లు చేయడం గర్వకారణం"అని చెప్పారు. విశాఖ ఐటీ హబ్‌గా మారడానికి వేగంగా అడుగులు పడుతున్నాయని రాష్ట్ర ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ చెప్పారు. సదస్సులో ఆయన 'ఐటీ హబ్‌గా విశాఖ' అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.

**ఏఐ, క్వాంటమ్ అద్భుత కాంబినేషన్**

అమెరికాకు సిలికాన్ వ్యాలీలా.. ఏపీకి క్వాంటమ్ వ్యాలీ పేరు తెస్తుంది. క్వాంటమ్ కంప్యూటింగ్‌కు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను అనుసంధానం చేస్తున్నాం. ఇది అపూర్వమైన కాంబినేషన్. రాబోయే పదేళ్లు చాలా కీలకమైన దశ. ఆ తరువాత ప్రపంచమే మారిపోతుంది. త్వరలో సెమీ కండక్టర్ రంగంలోకి కూడా ఏపీ అడుగు పెడుతుంది. దీనికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుంది. ఏపీలో ప్రస్తుతం శ్రీహరికోటలో స్పేస్ సిటీ, ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్క్, విజయవాడలో క్వాంటమ్ వ్యాలీ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం కమ్యూనికేషన్‌లో 5జీ సేవలు అందుతున్నాయి. త్వరలోనే 6జీకి ఆపై 7జీకి కూడా వెళతాం.

## పీసీబీని అడ్డుపెట్టుకుని లబ్ధి పొందాలనుకునే వారితో జాగ్రత్త

అమరావతి

కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ)ని అడ్డుపెట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలని భావించేవారి విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తూనే కాలుష్య నియంత్రణ నిబంధనలు అమలు చేయాలని, అయితే ఆ పేరిట పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయే పరిస్థితి తీసుకురావొద్దని సూచించారు. గత ప్రభుత్వంలో అలాంటి తప్పిదాలే జరిగాయని గుర్తు చేశారు. పీసీబీ విధులు, బాధ్యతలు తదితర సమగ్ర సమాచారంతో వెంటనే నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. తెదేపా ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఇటీవల కాలుష్య నియంత్రణ మండలి, అధికారులపై ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో సోమవారం అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజలతో సమావేశమయ్యారు. 'పీసీబీ చట్టబద్ధ సంస్థ. దాని నిర్ణయాలు, విధుల నిర్వహణలో ప్రభుత్వ పర్యవేక్షణకు కొన్ని పరిమితులుంటాయి. పీసీబీని ప్రభుత్వం పాక్షికంగానే పర్యవేక్షించగలదు' అని అధికారులు పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆదేశాలిచ్చారు.

**యువత, విద్యార్థులను భాగస్వాములను చేయాలి**

విశాఖలోని ఫార్మా సంస్థల్లో కాలుష్య నియంత్రణ నిబంధనల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. దీని కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి.

కాలుష్య నియంత్రణ, పర్యావరణ కార్యక్రమాల్లో యువత, విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలి.

పరిశ్రమల నిర్వాహకులను విద్యా రంగంతో అనుసంధానిస్తే కాలుష్య నియంత్రణలో పరిశోధన, అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.

మనకు పెద్దలు అందించిన స్వచ్ఛమైన గాలి, నీరు సహా ఇతర ప్రకృతి వనరులను అంతే స్వచ్ఛంగా భావితరాలకు అందించే లక్ష్యంతో పనిచేయాలి.

గోదావరి పరీవాహక ప్రాంతంలో సైతం నీటిని కొనుక్కొని తాగాల్సి వస్తోంది. అక్కడి నీరు కలుషితమవటానికి ఆక్వా రంగం, పేపర్ మిల్లులే కారణం.

గత ప్రభుత్వంలో ఎల్జీ పాలిమర్స్ లాంటి సంస్థల్లో చోటుచేసుకున్న ప్రమాదాల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలి.

పీసీబీలో మొత్తం ఎంత మంది సిబ్బంది ఉండాలి, ఎంత మంది ఉన్నారు? పీసీబీకి తగిన మౌలిక వసతులున్నాయా? పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్‌డీ) కింద ఇప్పటి వరకు పీసీబీ ఏయే కార్యక్రమాలు చేపట్టింది? వాటి ఫలితాలేమిటి? జల, వాయు, శబ్ద కాలుష్యాల సమాచారం వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తున్నారా? తదితర వివరాలన్నీ నివేదికలో పొందుపరచాలి.

## జొన్నగిరికి పసిడిసిరి

కరువుసీమలో పసిడికాంతులు విరియనున్నాయి. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి బంగారం శుద్ధి కర్మాగారం రానుంది. ఆస్ట్రేలియాకు చెందిన జియోమైసూర్ కంపెనీ తన భాగస్వాములైన డెక్కన్, త్రివేణి కంపెనీలతో కలిసి జొన్నగిరి, పరిసర గ్రామాల్లో ఇప్పటికే పరీక్షలు పూర్తి చేసింది. రైతుల నుంచి భూముల సేకరణ.. కేంద్రం అనుమతులు.. గ్రామసభ తీర్మానాలు.. కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు.. అన్నీ పూర్తిచేసుకుని ఈ ఏడాది చివరకు కర్మాగారంలో పనులు మొదలుపెట్టేందుకు జియోమైసూర్ సిద్ధమవుతోంది. హంద్రీనీవా నుంచి నీరు తీసుకునేందుకు అనుమతులు ఇవ్వడం ద్వారా ఇక్కడ పరిశ్రమ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన ప్రోత్సాహం అందిస్తోంది. రూ.200 కోట్లతో ఏర్పాటయ్యే ఈ కర్మాగారంలో 550మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభించనుంది.

**మూడు దశాబ్దాల కిందటే..**

జొన్నగిరి ప్రాంతంలో మూడు దశాబ్దాల క్రితమే కేంద్ర ప్రభుత్వం పసిడి అన్వేషణ మొదలుపెట్టింది. ఇందుకోసం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) జొన్నగిరి, పగడిరాయి గ్రామాల్లో పరిశోధనలు చేసింది. ఇక్కడ బంగారు నిక్షేపాలు ఉన్నట్లు తేల్చింది. అయితే వాటి వెలికితీతకు చాలా ఖర్చవుతుందని తేలడంతో ఆ ఆలోచనను విరమించుకుంది. ఆతర్వాత 2005లో జియోమైసూర్ రంగంలోకి దిగింది. ఇక్కడ పసిడి పరిశోధనల కోసం అనుమతులు పొందింది. దొన ప్రాంతంలో తవ్వకాలు చేసి పసిడి నిక్షేపాలను అంచనావేసే దిశగా పరిశోధనలు చేసింది. ఈ క్రమంలో జొన్నగిరి, పగడిరాయి, బొల్లబానిపల్లె, ఎర్రగుడి గ్రామాలపరిధిలో సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో బంగారు నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించింది. ఈ భూములను రైతుల నుంచి లీజుకు తీసుకుంది. ఏడాదికి ఎకరాకు రూ.14 వేలు లీజు చెల్లించేలా ఒప్పందం చేసుకుంది. ఆ తర్వాత లీజును రూ.18 వేలకు పెంచింది. ఏడాదికి 750 కిలోల పసిడి ఉత్పత్తి లక్ష్యంగా ఏర్పాటయ్యే ఈ పరిశ్రమకు 2023లోనే కేంద్ర ప్రభుత్వం అనుమతులు లభించాయి. ఈ ఏడాది పనులు ప్రారంభిస్తామని జియోమైసూర్ భాగస్వామ్య కంపెనీ 'డెక్కన్' ముఖ్య ప్రతినిధి ఢిల్లీలో ప్రకటించారు.

**మండలాలుగా విభజన**

లీజులకు తీసుకున్న భూముల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రతి 20 మీటర్లకు ఒకచోట డ్రిల్లింగ్ జరిపారు. అక్కడ బంగారు గని నాణ్యత, లాభనష్టాలపై జరిపిన పరిశోధన సత్ఫలితాలను ఇచ్చింది. దీంతో పూర్తిస్థాయి గోల్డ్ మైనింగ్, ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు జియోమైసూర్ శ్రీకారం చుట్టింది. రోజుకు వెయ్యి టన్నుల మట్టిని యంత్రాలద్వారా జల్లెడ పట్టనుంది. బంగారు గనిలో 1.5 టన్నుల మట్టి నుంచి ఒక గ్రాము బంగారాన్ని ఉత్పత్తి చేయవచ్చునని అంచనా వేస్తున్నారు. కాగా, జొన్నగిరి, పగడిరాయి, ఎర్రగుడి, బొల్లవానిపల్లె గ్రామాల పరిధిలో లీజుకు తీసుకున్న భూములను ఉత్తర, దక్షణ, తూర్పు, పడమట మండలాలుగా జియోమైసూర్ కంపెనీ విభజించింది. ఇందులో తూర్పు మండలంలో కార్మాగారం ఏర్పాటు పనులు దాదాపు పూర్తయ్యాయి. అమెరికా, చైనా దేశాల నుంచి యంత్రాలను దిగుమతి చేసుకుంది. రాష్ట్రప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చిన వెంటనే కర్మాగారాన్ని ప్రారంభిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ సంబరాలు

అమరావతి

'సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్' రాబోయే రోజుల్లో ఇది మన ఆర్థిక వ్యవస్థలో ఒక గేమ్ ఛేంజర్ అవుతుందని.. ఈ నిర్ణయం వెనుక సదుద్దేశాన్ని, దీంతో ప్రజలకు ఒరిగే ప్రయోజనాలను వివరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు నిర్వహించబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం అసెంబ్లీలో ప్రకటించారు. 'దసరా నుంచి దీపావళి వరకు కార్యక్రమాలు చేపట్టబోతున్నాం. 4 వారాల పాటు 65 వేల చిన్న, పెద్ద సమావేశాలను నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించబోతున్నాం' అని తెలిపారు. జీఎస్టీ సంస్కరణ రాబోయే రోజుల్లో మేక్ ఇన్ ఇండియాకు ఎంతో దోహదం చేస్తుంది. మన స్వదేశీ వస్తువులు గ్లోబల్ బ్రాండ్లుగా మారే పరిస్థితి వస్తుంది. విశ్వవిపణిలతో భారత బ్రాండ్లు పోటీ పడతాయి' అని అన్నారు. 'స్వదేశీ సంస్థలు బలోపేతమవుతాయి. స్వయం ఆధారిత ఆర్థిక వ్యవస్థ (సెల్ఫ్ రిలయంట్ ఎకానమీ)కి ఇది ఇంధనమవుతుంది' అని పేర్కొన్నారు. 'ప్రజలు ఏ సంవత్సరమూ దసరా, దీపావళిని ఇంత ఆనందంగా చేసుకుని ఉండరు.. అటు కేంద్రం సూపర్ జీఎస్టీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వ సూపర్–6 ఈ రెండూ ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయి' అని వ్యాఖ్యానించారు. 'ఈరోజు తీసుకువచ్చిన సంస్కరణలు భవిష్యత్ తరాలను మార్చబోయేవి. 2047కి భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారవుతుంది. దేశంలో రాష్ట్రం నంబర్–1గా నిలవడానికి అన్నీ వర్గాల్లో చైతన్యం తీసుకురావాలి. జీఎస్టీ సంస్కరణలతో కలిగే పొదుపును పెట్టుబడిగా పెట్టి 'ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త' అనే మన నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నం చేద్దాం' అని అన్నారు.

**నాలుగు వారాలు.. నాలుగు విభాగాలుగా...**

సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్' కార్యక్రమాన్ని నాలుగు వారాలు, నాలుగు విభాగాలుగా నిర్వహించబోతున్నాం.

మొదటి వారం: హౌస్ హోల్డ్ సేవింగ్స్ ఎలా పెరిగాయనేదానిపై ఇంటింటికీ జీఎస్టీ సంస్కరణ కరపత్రాలను తీసుకువెళ్లి ప్రజలను చైతన్యం చేయడం.

రెండో వారం: వ్యవసాయ, ఇతర వృత్తుల వారికి ఎలా ప్రయోజనం చేకూరిందో ఆయా వర్గాలవారికి అర్థమయ్యేలా వివరించడం.

మూడో వారం: మానవవనరుల అభివృద్ధి, డిజిటల్ సాధికారత, ఉపాధి అవకాశాలు, డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్‌కు దోహదం చేసేలా జీఎస్టీ సంస్కరణ ఉంది కాబట్టి, వాటిలో అందరినీ భాగస్వాములను చేయడం.

నాలుగో వారం: ఈ సంస్కరణతో అభివృద్ధి, సంపద సృష్టి ఈ రెండూ జరుగుతాయి. దీనివల్ల ప్రతి ఒక్కరికీ లాభం కలుగుతుంది. 2047 వికసిత్ భారత్, స్వర్ణాంధ్రకు దోహదం చేస్తుందని వివరించడం.

**దేశాభివృద్ధిలో ప్రజలంతా నేరుగా భాగస్వాములవ్వండి**

ప్రజలకు నేనిచ్చే సందేశం ఒకటే.. భారతీయ ఉత్పత్తులను కొనడం ద్వారా మన దేశాభివృద్ధిలో నేరుగా భాగస్వాములవుతారు. మీ ఎంపికకు అపారమైన శక్తి ఉంది. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తిని ఎంచుకోవడం కేవలం ఒక లావాదేవీ మాత్రమే కాదు. అది మన ఉత్పత్తిదారుల ప్రతిభకు వందనం, స్థానిక వ్యాపారవేత్తలకు బలం చేకూర్చడం, మన సమాజ జీవనోపాధికి ఒక హామీ. ప్రతి ఒక్కరూ దేశభక్తితో ఈ నినాదాన్ని ముందుకు తీసుకువెళితే దేశాన్ని బలోపేతం చేయగలం.

**ఈ మూడూ ఇంధనాలు**

ప్రగతిశీల విధానాల ద్వారా పేదలు, మధ్య తరగతి వారి జీవితాలను మార్చడమే మా లక్ష్యం. భారత స్వాతంత్ర్య శత వార్షికోత్సవం నాటికి ఆర్థిక అసమానతలు తగ్గించి, బలమైన సమతుల్యమైన సమాజాన్ని నిర్మించడమే మా ఆకాంక్ష. ఈ లక్ష్యానికి సూపర్ జీఎస్టీ, సూపర్–6, పీ4 కార్యక్రమాలు శక్తిమంతమైన ఇంధనంగా నిలుస్తాయి. ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి.

**ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు..**

ప్రభుత్వ కార్యాలయాల్లో జీఎస్టీ డెస్కులు.

రద్దీ ప్రాంతాల్లో కరపత్రాల పంపిణీ.

ఐవీఆర్ఎస్ కాల్స్.

సామాజిక మాధ్యమాల వినియోగం.

ఇన్‌ఫ్లూయెన్సర్స్ పోటీలు.

ప్రముఖులను ఎంగేజ్ చేసుకుని వారి ద్వారా చెప్పించం.

ఇన్‌ఫ్యూయన్సర్స్‌తో జీఎస్టీ ప్రయోజనాలపై చెప్పించడం.

రీల్స్ సిరీస్‌లు.

సేవింగ్స్ కాలుక్యులేటర్ వెబ్‌సైట్ తేవడం.

సెల్ఫీ కంటెస్ట్.

డిజిటల్ ప్రకటనలు.

రాష్ట్రంలోనీ బీచ్‌లలో ఇసుక కళాఖండాలు.

జీఎస్టీ సైక్లథాన్.

కళాశాలల్లో జీఎస్టీ సెమినార్లు.

పాఠశాలలు, కళాశాలల్లో క్విజ్ పోటీలు.. వాటిలో నెగ్గినవారు సీఎంను కలిసే ఏర్పాటు. ప్రజల సంతోషాన్ని తెలుసుకునేందుకు మంత్రులు/ఎమ్మెల్యేలు, ఇన్‌ఫ్లూయన్సర్స్‌తో పర్యటనలు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఎమ్మెల్యేలు, సెలబ్రిటీలతో మాట్లాడించడం. సూపర్ జీఎస్టీ పర్యవేక్షణకు మంత్రుల కమిటీ సూపర్ జీఎస్టీ– సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అనిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్‌లతో ప్రత్యేక కమిటీ.

## మండలి చైర్మన్‌పై అవిశ్వాసం?

అమరావతి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద షాక్ తప్పదా? శాసనమండలి కూటమి హస్తగతం కానుందా? మండలి చైర్మన్ పై వేటు తప్పదా? కోర్టులో ప్రతికూల తీర్పు రాబోతుందా? చైర్మన్ పై కూటమి అవిశ్వాస తీర్మానం పెట్టనుందా? అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం తప్పదా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి శాసనమండలిలో స్పష్టమైన బలం ఉంది. అయితే చాలామంది ఎమ్మెల్సీలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఇప్పటికే రాజీనామా చేసిన వారికి ఆమోదం లభించలేదు. చైర్మన్ మోసేన్ రాజు పెండింగ్లో పెట్టారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు.. చైర్మన్ ఫార్మేట్లో రాజీనామా లేఖలు పంపించినా ఆమోదానికి మాత్రం నోచుకోలేదు. చైర్మన్ మోసేన్ రాజు ఉద్దేశపూర్వకంగానే వాటిని తొక్కి పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. అందుకే ఎమ్మెల్సీల రాజీనామా విషయంలో కూటమి వ్యూహం మార్చినట్లు తెలుస్తోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణ పరాజయం చవిచూసింది. దీంతో ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలుపోతుల సునీత, కర్రీ పద్మశ్రీ, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళం వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జాకియ ఖానం తదితర ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు. మరికొందరు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ మండలి చైర్మన్ మోసేన్ రాజు రాజీనామాలకు ఆమోదం తెలపడం లేదు. అలా ఆమోదం తెలిపిన మరుక్షణం వారి రాజీనామాలు అమల్లోకి వస్తాయి. మళ్లీ ఎన్నికలు జరిగి ఆ ఎమ్మెల్సీ స్థానాలు కూటమి ఖాతాల్లో పడతాయి. అదే జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరుగుతుంది. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఆదేశాలతోనే చైర్మన్ మోసేన్ రాజు అలా వ్యవహరిస్తున్నట్లు ప్రచారంలో ఉంది.అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణకోర్టును ఆశ్రయించారు. తన రాజీనామా వ్యవహారంలో కోర్టు ఆదేశాలు పాటించడం లేదని.. వాయిదాల మీద వాయిదాలు కోరుతున్నారని.. తనకు అనవసరంగా ఖర్చు అవుతుందని ఆయన పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్ విషయంలో ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తున్నారని ఆగ్రహించిన కోర్టు పదివేల రూపాయల జరిమానా విధించడం సంచలనంగా మారింది. దీంతో ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారంలో కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# మున్సిపాలిటీలో రోడ్లు గుంటలమయం స్థానికులు సిపిఎం ప్రజా సంఘ నాయకులు ఆధ్వర్యంలో అపాయం బోర్డులు తో నిరసన.

## సిఐటియు నాయకులు సతీష్ మరియు అబ్దుల్లా.

స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్ 22.




నాయుడుపేట మున్సిపాలిటీ లో ఏ వీధిలో చూసిన రోడ్లు పెద్ద పెద్ద గుంటలతో నిండిపోయి ప్రజలు,వాహనదారులు స్కూలు పిల్లలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలతో విసిగిపోయిన ప్రజలు ఆదివారం ఉదయం సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆ వీధులలోని గుంతల వద్ద అపాయం బోర్డులు పెట్టి వినూత్నంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు సతీష్,అబ్దుల్లా మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పొగ గొట్టం,అమరా గార్డెన్,అగ్రహార పేట,ట్రెజరీ వీధి,రాజగోపాలపురం,బేరిపేట ఇలా అనేక ఏరియాలలో కాలువలు పగిలిపోయి మురికి నీరు అంతా రోడ్లమీదకు ప్రవహిస్తుందని నాలుగు చినుకులు పడిన వీధులన్ని చెరువులను తలపిస్తున్నాయని గుంతలు పడి రోడ్లు పెద్ద కాలవల్ల మారిపోయాయని ఆ గుంతల్లో పలుమార్లు చిన్నపిల్లలు ముసలివారు పడి ప్రమాదానికి గురయ్యారని మా బాధలను అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోవడంలేదని ప్రజా సంఘ నాయకులు స్థానికులతో కలిసి అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థానికులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలియజేసేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టామని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు శివకవి.ముకుంద,మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీలో వీధులలో తిరగడానికి కాదు చెప్పుకోవడానికి కూడా ఒక్క మంచి రోడ్డు కూడా లేదని ప్రజలు ప్రజా సంఘ నాయకులు రోడ్లు వేయమని మునిసిపల్ కమిషనర్ కి పలుమార్లు అర్జీలు ఇచ్చామని కమిషనర్ ఇప్పుడు మున్సిపాలిటీలో డబ్బులు లేవని చెబుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చి మున్సిపాలిటీలో రోడ్లు వేస్తారు అనుకుంటే ఏటి పండగకు ప్రజాసొమ్ము సుమారు 25 లక్షల రూపాయలు స్టేజి ఖర్చు పెట్టుకుని ఉపన్యాసాలు ఇచ్చారే కానీ ఆ డబ్బు రోడ్లకు మురుకు నీటి కాలువలకు ఖర్చుపెట్టి ఉంటే ఈరోజు ప్రజలు ఇబ్బంది పడేవారు కాదని ఈ ప్రభుత్వ అధికారులు,రాజకీయ నాయకులు ప్రజలసొమ్మును వృధా చేస్తున్నారని అన్నారు. అవాజ్ నాయకులు హలీమ్ ఖాన్ మాట్లాడుతూ నిద్ర లేయటంతో ఇంటి ముందు ఆటోలు మున్సిపాలిటీ వారి విజ్ఞప్తి ఇంటి పన్నులు కట్టండి,కొళాయి పన్నులు కట్టండి,చెత్త పన్ను కట్టండి అంటూ అనేక రకాలుగా రూపాలలో వసూలు చేసిన ప్రజాధనంతో రోడ్లు వేయకుండా ప్రజలు సొమ్మును వృధా ఖర్చులు పెడుతున్నారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అధికారులు పిల్లలు ముసలివారి మేలుకోరి సిమెంట్ రోడ్లు నిర్మించాలని లేనిపక్షంలో ప్రజలు ప్రజా సంఘాలతో కలిసి పోరాటాల బాట పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో విజయమ్మ,సుబ్బరత్నమ్మ,అజీమా,హుస్సేనమ్మ,రాజమ్మ,గోవిందమ్మ ,కరిముల్లా,తదితరులు పాల్గొన్నారు

# అధిక ధరలకు ఇ-స్టాంపులు విక్రయిస్తున్న శేఖర్ నాయుడు పై చర్యలు తీసుకోవాలి.

## బిజెపి నేత చిగురాకుల సురేంద్రబాబు.



స్వర్ణ సాగరం (నాయుడుపేట)సెప్టెంబర్22.

ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇ-స్టాంపులను అధిక రేట్లకు విక్రయిస్తున్న శేఖర్ నాయుడు పై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ నాయుడుపేట పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి చిగురాకుల సురేంద్రబాబు అన్నారు.సోమవారం నాయుడుపేట సబ్ రిజిస్టార్ కు సురేంద్రబాబు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చిగురాకుల సురేంద్రబాబు మాట్లాడుతూ నాయుడుపేట పట్టణంలోని చంద్రప్రియా లాడ్జి అపార్ట్మెంట్ లో జెరాక్స్ షాప్ నిర్వహిస్తున్న శేఖర్ నాయుడు ఇ- స్టాంపులను150 శాతం అధిక రేట్లకు విక్రయిస్తున్నట్లు తెలియజేశారు.రూ 20 ఇ- స్టాంపులను రూ 50 లకు,రూ 50 ల ఇ-స్టాంప్ లను రూ 120 లకు,రూ 100 ఇ-స్టాంప్ లను రూ 170 లకు విక్రయిస్తూ ప్రజలను దోచుకుంటున్నారని రిజిస్టార్ కు వివరించారు.ఓజిలి మండలంలో స్టాంపు వెండర్ లైసెన్స్ పొందిన శేఖర్ నాయుడు ఓజిలి మండలంలో ఈ స్టాంపు విక్రయాలు జరపాల్సి ఉండగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నాయుడుపేట పట్టణంలో అధిక ధరలకు ఈ స్టాంపులను విక్రయిస్తున్నాడని తెలియజేశారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకుని,ప్రభుత్వ నిబంధనలు అమలయ్యేలా చూడాలని సురేంద్రబాబు కోరారు.

# శ్రీ కాళికాంబా దేవి ఆలయంలో గోపుర కలిశాభిషేకాలు

## కార్యక్రమంలో కాణిపాకం వంశస్థులు గ్రామస్తులు

కాణిపాకం, సెప్టెంబర్ 22 స్వర్ణ సాగరం





కాణిపాకం, శ్రీ కాళికాంబా దేవి ఆలయంలో వైభవంగా గోపుర కలిశాభిషేకం, కాణిపాకం సోమవారం ఉదయం కాణిపాకం వంశస్థులు కాణిపాకం గ్రామస్తులు వైభవంగా కలిశాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకురాగా వాటితో అర్చకులు వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి అనంతరం ఆలయం గోపురం కలిశాభిషేకం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాణిపాకం వంశస్థులు, కాణిపాకం సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కాణిపాకం ఆలయ కార్య నిర్వహణ అధికారి పెంచల కిషోర్, కాణిపాకం స్థానికులు, పరిసర ప్రాంత గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌తో మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం





## టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్

కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 22

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంతో మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని టీడీపీ నేత షేక్ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు.కోట మండలంలోని శ్యామ సుందరపురం కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సోమవారం మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ్ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమము తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిడిపి నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి,షేక్ జలీల్ అహ్మద్,లకు టీడీపీ నాయకులకు వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది శాలువాలతో సత్కరించి, మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కోట సచివాలయం 3 పరిధిలోని మహిళలు,గర్భిణీలు, బాలింతలు పాల్గొని డాక్టర్ నాగరాజు పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు.అంగన్వాడి కార్యకర్తలు,వర్కర్లు,సూపర్వైజర్లు గర్భిణీలకు,బాలింతలకు అందించే పౌష్టిక ఆహారాన్ని తయారుచేసి స్టాల్ రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమాన్ని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ పథకం ముఖ్య ధ్యేయం మహిళల ఆరోగ్యంలో భాగంగా రక్తహీనత తల్లి శిశు సంరక్షణ,మంచి పోషకాహారం,పరిశుభ్రత జీవన శైలి పై ప్రత్యేక అవగాహన,మానసిక ఆరోగ్యానికి కౌన్సిలింగ్ ఆత్మవిశ్వాసం పెంపొందించుకునేలా ప్రజలకు అవగాహన కలిగించడం అన్నారు.అసంక్రమిత వ్యాధుల కోసం మహి ళలకు స్క్రీనింగ్ లో భాగంగా రక్త పోటు,మధుమేహం,నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్మూలన పై ప్రత్యేక అవగాహన కల్పించడం ఈ ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు.ప్రతి కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని,ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఊరు మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకో వడానికి మంచి పౌష్టికాహారంతో పాటు తమ నిత్య జీవితంలో యోగా ను కూడా భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సారంగం రమేష్ బాబు,ఎంపీటీసీలు షేక్ శంషుద్దీన్,దారా సురేష్‌టీడీపీ కోట మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుమలశెట్టి కోటేశ్వరరావు,వార్డు నెంబర్ సుహాసిని,తల్లం శ్రీనివాసులు, నందం మోహన్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# కొల్ల రమేష్ నాయుడు భవతికగాయనికి నివాళు లర్పించిన మండల అధ్యక్షుడు హరిబాబు నాయుడు



## కార్యక్రమంలో మండల నాయకులు

ఐరాల ,సెప్టెంబర్ 22 స్వర్ణ సాగరం

ఐరాల బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ గొల్ల రమేష్ నాయుడు భౌతిక గాయానికి నివాళులు అర్పించిన ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గంగారాపు హరిబాబు నాయుడు. సోమవారం ఐరాల మండలం పి కట్టకిందపల్లి గ్రామానికి చెందిన బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ కొల్ల రమేష్ నాయుడు భౌతిక గాయానికి నివాళులర్పించారు, పార్టీ జెండాని భౌతిక గాయానిపై కప్పి జయహో రమేష్ నాయుడు అంటూ నినాదాలు చేశారు, రమేష్ నాయుడు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు, కొల్ల రమేష్ నాయుడు లేని లోటు మండలంలో పార్టీకి ఆయన స్థానాన్ని ఎవరు తీర్చలేరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎంను కలిసిన సులూరుపేట ఎమ్మెల్యే.

## సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజ్ఞప్తికి...డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హామీ.

### సూళ్లూరుపేట నియోజకవర్గ రోడ్లు -చెక్‌డ్యామ్‌లపై ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ సమావేశం

స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్ 22.



ఈ రోజు అసెంబ్లీలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ని ప్రత్యేకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ కోరిడి -పెర్నాడు - వెనాడు రహదారి పరిస్థితులు చాలా దయనీయంగా ఉన్నాయని, వెంటనే అభివృద్ధి చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. రవాణా సౌకర్యం లేక రైతులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.అలాగే, మీజూరు చెక్‌డ్యామ్‌లు నిర్మాణం అత్యవసరమని, ఇవి పూర్తి అయితే సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని, భవిష్యత్ తరాలకు ఇది గొప్ప నీటి వనరుగా నిలుస్తుందని వివరించారు.డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే విజయశ్రీ ప్రతిపాదనలను శ్రద్ధగా విని, త్వరలోనే సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

# నాయుడుపేట గురుకులంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం.

## నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ పజుల్లుల.




స్వర్ణ సాగరం (నాయుడుపేట)సెప్టెంబర్ 22.

నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఆవరణలో చెత్తను,పిచ్చి మొక్కలను తొలగించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఏర్పరిచేందుకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్లు,సానిటరీ సెక్రటరీలు, సానిటరీ మేస్త్రీలు పాల్గొన్నారు.

# గణనాధుని సేవలో మణికంఠ చందోల్ ఐ పీ ఎస్

కాణిపాకం,సెప్టెంబర్ 22 స్వర్ణ సాగరం



కాణిపాకం, గణనాధుని సేవలు మణికంఠ చందోల్ ఐపిఎస్ . కాణిపాకం సోమవారం వరసిద్ధి వినాయక శ్రీ స్వామి వారి దర్శించుకున్న మణికంఠ చందోలు , ఐ.పీ.ఎస్ స్వామివారిని దర్శిం చుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం పెంచల కిషోర్ , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు వెస్ట్ సీ.ఐ శ్రీధర్ నాయుడు, కాణిపాకం ఎస్సై నరసింహులు యాదవ్, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన

## సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి




ముత్తుకూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ ) సర్వేపల్లి నియోజకవర్గసమితి ఆధ్వర్యంలో సోమవారం ప్రజా విజ్ఞప్తి సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రధానంగా నియోజకవర్గంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అదే విధంగా కృష్ణపట్నం పోర్టు ద్వారా రిలయన్స్ భూము లలో ఆశించిన అభివృద్ధి జరగకపోవడం అదే విధంగా నిరుద్యోగ ఉపాధి అవకాశాలు స్థానికులకు దక్కకపోవడం విచారకరమని నేతలు పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇంటి నివేశనస్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కు అందించారు.ఈ నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి తుంగ ఏడుకొండలు మండల కన్వీనర్ ముజీర్ భాష పార్టీ సభ్యులు ప్రసాద్ బాబు విజయ్ రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు

# టీబి వ్యాధిపై కలత చెందరాదు..డాక్టర్ షరీనా





నెల్లూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 22

టీబి వ్యాధిపై ఎవరు కలత చెంద రాదని తిరుపతి జిల్లా గూడూరు వైద్య విధాన పరిషత్ సూపర్డెంట్ డాక్టర్ షరీనా అన్నారు. సోమవారం ఆ బైండింగ్ హెూప్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ గత ఐదు సంవత్సరాల నుంచి 500 మందికి ప్రతినెల ఒక్కొక్కరికి 1500 రూపాయల విలువైన న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లు అందజేయడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మందులతో పాటు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుంటే తప్పకుండా వ్యాధి నయమవుతుందని ఆమె పేర్కొన్నారు.. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్ తో పాటు స్వయం ఉపాధి పథకాలను కూడా అమలు చేస్తున్నామని అన్నారు. నిరాశ భయం లేకుండా ప్రభుత్వం ఇచ్చిన మందులు వేసుకుని ఈ న్యూట్రిషన్ తీసుకుంటే త్వరలోనే తమకున్న జబ్బు నయమవుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మ. ఏవో కమల్ కిరణ్. ఏ. జయ ప్రకాష్..ఏ.సురేందర్ రెడ్డి ప్రియాంక. క్రాంతి కుమార్. ఆర్ శకుంతల. ఏఎన్ఎం లు..ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# బాల త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

## ఆలయ ధర్మకర్త చేత అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ.

వీకోటస్వర్ణ సాగరంసెప్టెంబర్ 22.



చిత్తూరు జిల్లా వీకోట మండలం వీకోట పట్టణం దుర్గా నగర్ లో వెలసి ఉండు శ్రీ దుర్గా మాత ఆలయం నవరాత్రి బ్రహ్మోత్సవ పూజలలో భాగంగా... తొలిరోజు అమ్మవారికి జరిపే పులి పూజ కు గాను విజయ్ కుమార్ రాజు కుటుంబ సభ్యుల చేత అమ్మవారికి పూజా సామాగ్రి మరియు అంబలి సమర్పించినారు. అదేవిధంగా ఆల య సాంప్రదాయ నియమ నిబంధన ప్రకారం ఆలయ ధర్మకర్త డాక్టర్ ఎస్ ఆర్ దామోదర్ రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు అందరి చేత అమ్మవారికి పట్టుపిత ంరాలు, పసుపు కుంకుమలు, పుష్పాలు సమర్పించినారు. ఈ కార్యక్రమాలను అంతా మేల తాళాలు మధ్య భక్తుల సాంప్రదాయ వస్త్రధారణ మధ్య ఉదయం ఆరున్నర గంటల నుండి ఉత్సవాలను ప్రారంభించి, ఆలయం ఎదుట గణపతి పూజ.. హెూమం, దుర్గా హెూమం, పంచగవ్యం, పూర్ణాహుతి, అమ్మవారి అభిషేకములు, పుష్ప అలంకరణ అనంతరం భక్తులకు అమ్మవారి బాల త్రిపుర సుందరి దివ్యదర్శనాన్ని కల్పించి, అనం తరం భక్తాదులకు తీర్థప్రసాదాలు... ఉభయ దారులు వి కోట శ్రీ సాయి బాబా దేవస్థానం తరపున పంపిణీ చేయడం జరిగినది.

# డిపిఓ ఆదేశాలతో తుంబకుప్పంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 22

బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య లోపాన్ని గ్రామ మరియు మండల స్థాయి అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో సోమవారం బంగారుపాళ్యం మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ఆర్.ఎన్. రవితేజ జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.వెంటనే స్పందించిన డీపీవో సుధాకర్ పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణకు చరవాణి ద్వారా ఆదేశాలు జారీ చేయడంతో తుంబకుప్పం గ్రామంలో హుటాహుటిన పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది

# ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్య ధ్యేయంగాఎమ్మెల్యే పాశిం అడుగులు

## టిడిపి నేత నెల్లూరు మోహన్ రెడ్డి

కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 22



ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యదేయంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అడుగులు వేస్తున్నారని టీడీపీ నేత నెల్లూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కోట మండలం విశ్వనాథ పురగ్రహారం గ్రామంలో జిల్లా కలెక్టర్ నిధులతో చేతిపంపు ఏర్పాటు చేసేందుకు మోహన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి బోర్ సెట్ మిషన్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల సమస్యలు పరిష్కరిం చడంలో ఎంఎల్ఏ సునీల్ కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు.వేసవిలో త్రాగునీటి ఎద్దడి ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికగా కలెక్టరు నిధులతో గ్రామాల్లో చేతి పంపులు ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే ముందుచూపుకు నిదర్శనం అని అన్నారు.నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి ఉన్నామని,ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు.ప్రస్తుతం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీకి మూడు బోర్లు మంజూరయ్యాయి అని వాటిని పది రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు .గ్రామ అభివృద్ధిలో భాగంగా నెల్లూరుపల్లి ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణం కొరకు సిద్ధంగా ఉన్నామని నెలాఖరు లోపు సిమెం టురోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పేద ప్రజల పట్ల అత్యధిక చొరవ చూపిస్తున్న గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ కి,గ్రామంలోని సమస్యలను గుర్తించి ఎంఎల్ఏ దృష్టికి తెలిపి సమస్యల పరిష్కార దిశగా అడు గులు వేస్తున్న నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని అగ్రహారం గ్రామప్ర జలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణ,బూత్ కన్వీనర్లు చేవూ రు కోటేశ్వరరావు,గుండాల సుబ్రమణ్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు ముంగర మురళిరెడ్డి, నేదురు మల్లి కిరణ్ కుమార్ రెడ్డి,దేశిరెడ్డి రమ ణారెడ్డి, రాయపు కోటేశ్వరరావు, రాయపు శంకర్, తిరవటూరు పవన్,సందీప్ పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలు చేయాలి

## తోటపల్లి గూడూరు వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో నేతల డిమాండ్

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 22



ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకం సమర్థవంతంగా నిర్వహించి కూలీలకు గిట్టుబాటు ధరతో పాటు తగిన వేతనం చెల్లించాలని సోమవారం నిర్వహించిన 4 వ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకమ రాజు కార్యదర్శి మంగళం పుల్లయ్య తమ తమ సందేశాలలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు ప్రతి పేద కుటుంబానికి ఇంటి నివేసిన స్థలాలను మంజూరు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూము లు స్థలాలు పేద వర్గాలకు కేటాయించాలన్నారు స్థానిక సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా 13 మందితో కూడిన నూతన కమిటీని ఎంపిక చేశారు. మం డల వ్యవసాయ కార్మిక సంఘ ం కార్యదర్శిగా పచ్చామధు అ ధ్యక్షునిగా ఉంద్రాళ్ళ శీనయ్యస భ్యులుగా బండి శౌరీ ఇన మా ల కొండయ్య, మణెమ్మ దామ వరపు చిన్నబాయమ్మఈ దూ రువెంకటయ్య బోడేపాటి శీనయ్యతమ్మి రెడ్డి పెంచలయ్య ఈపూరు లక్ష్మయ్యశ్రీదేవి, వెంకటసుబ్బయ్య ఇంగిలాల ప్రసాద్ లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. అక్టోబర్ 5 నఎల్లాయపాలెంలో నిర్వహిస్తున్న జిల్లా మహాసభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# 10 గంటలపని దినాలనుఅమలు చేస్తూ అసెంబ్లీ రద్దు చేయడంపై సిఐటియు నిరసన




తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22

రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి , 10 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానించడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు టి పి గూడూరు మండల కమిటీ ఆధ్వర్యంలోసోమవారం మండలం లోనినరుకూరు సిఐటియు ఆఫీసు నుండి నరుకూరు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమ్మ సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా పాల్గొని మాట్లాడుతూ.... కార్మికులు ప్రాణాలు పణంగాబెట్టి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాస్తూ పది గంటల పని విధానం తీసుకొచ్చేదానికి అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయడానికి కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని. 8 గంటల పని విధానం కార్మికుల హక్కు దానిని కాపాడటం ప్రతి కార్మికుడికి కర్తవ్యం అని 10 గంటల పని విధానం అనేది దోపిడీ ఇది కార్మికుల ఆరోగ్యాన్ని కుటుంబ జీవనాన్ని నాశనం చేస్తుందని 8 గంటల పని 8 గంటల విశ్రాంతి ఎనిమిది గంటల వ్యక్తిగత జీవనం అనే సూత్రం సాధించడానికి ఎన్నో త్యాగాలు జరిగాయని కాబట్టి 10 గంటల పని విధానాన్ని వ్యతిరేకిస్తూ 8 గంటల హక్కును రక్షించుకోవాలని కార్మికులకు తెలుపునిచ్చి ప్రతి ఒక్క కార్మికుడు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ, హేమ, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి శీనమ్మ ఆటో వర్కర్స్ రఘు, భాష, శీను, బండి శౌరి ఉంద్రాళ్ళ సీనయ్య వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# డక్కిలి వేణు కు జిల్లా పదవి

## జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా డక్కిలి వేణుగోపాల్

## నేదురుమల్లి కి కృతజ్ఞతలు తెలిపిన వేణుగోపాల్



స్వర్ణ సాగరం ప్రతినిధి డక్కిలి

డక్కిలి మండలం కేంద్రంలో డక్కిలి కి చెందిన నియోజకవర్గం లోనే సీనియర్ నాయకులలో ఒకడు , నేదురమల్లి అనుచరుడైన కొల్లపూడి. వేణుగోపాల్ ను వైఎస్ ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్సీపి పార్టీ బీసీ విబాగ కమిటీలో జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్ నేదురమల్లి ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ డక్కిలి వేణు అన్న మీడియా తో మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అలాగే మా ప్రియతమ నాయకులు వేంకటగిరి నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో డక్కిలి మండల నాయకులు చింతల శ్రీనివాసులు రెడ్డి సూచనల మేరకు, మండలంలో వైఎస్ ఆర్ పార్టీ నాయకుల సలహాలతో నన్ను, జిల్లా స్థాయి పదవి వరించినందుకు మండలంలో ప్రతి ఒక్క వైఎస్సార్సీపీ కార్యకర్తలకు, పేరుపేరునా అందరికి మీడియ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. యీ పదవి వైఎస్ఆర్ పార్టీ నాపై పెట్టిన నేదురమల్లి. రామన్న నమ్మకాన్ని బాధ్యతగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు .

# ఆక్వా రైతులరిజిస్ట్రేషన్ తప్పనిసరి

## ఇందుకూరుపేట ఎఫ్ డివో విజ్ఞప్తి

## అక్టోబర్ 15లోగారిజిస్ట్రేషన్లు పూర్తి చేయండి



ఇందుకూరుపేట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22

ఆక్వా రైతులు తప్పనిసరిగారిజిస్ట్రేషన్లు చేసుకోవాలనిఇందుకూరుపేట ఎఫ్ డి ఓ సురేష్ బాబువిజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆక్వా రైతుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారురాష్ట్ర ముఖ్యమంత్రి సూచన మేరకు కమిషనర్ ఆఫ్ ఫిషరీస్ మరియు నెల్లూరు జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ ఆదేశాల మేరకు ఇందుకూరుపేట మండలంలో సాగు చేస్తున్న ఆక్వా రైతులు అక్టోబర్ 15 లోపల తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఫ్ డి ఓ సురేష్ బాబు విజ్ఞప్తి చేశారు. సమీప సచివాలయాల ద్వారా సంబంధిత అప్లికేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు రిజిస్ట్రేషన్ చేసు కోకపోతే రైతాంగానికి తమ శాఖ ద్వారా అందాల్సిన సబ్సిడీ రాయితీలు రావన్నారు ఈ విషయాన్ని ఆక్వా రైతులు అర్థం చేసుకొని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని మత్స్య శాఖ ద్వారా సబ్సిడీలు రాయితీలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు

# విద్యార్థులు దేశభక్తి భావాలు కలిగి ఉండాలి

## జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి .శ్రీనివాస రెడ్డి



కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22

సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురజాడ జయంతి కార్యక్రమం నిర్వహించారు.ముందుగా గురజాడ చిత్రపటానికి తెలుగు అధ్యాప కులు రవీంద్ర పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గురజాడ అప్పారావు ఆ రోజు ఉన్న సమా జంలో మూఢాచారాలకు ,బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారని, వితంతు వివాహాలను ప్రోత్సహించారని ఆయన అన్నారు.లింగ వివక్షను వ్యతిరేకించారని, ఆడపిల్లలు చదువుకోవ డం వలన సమాజంలో మార్పు వస్తుందని ఆయన భావించారు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషు లోయ్ అనే నినాదంతో ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందిం చారు.సొంత లాభం కొంత మానుకుని పొరుగువాడికి తోడ్పడాలనే ఉద్దేశంతో ప్రజల్లో సేవాదృక్పదాన్ని కలిగించారు. విద్యార్థులందరూ కుల,మతాలకు అతీతంగా అన్నదమ్ములవలే కలిసిమెలిసి ఉండాలని గురజాడ కోరుకున్నారని కానీ ఈరోజు పాలకులు వాళ్ల రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్య కులం పేరుతో, మతం పేరుతో నిత్యం తగాదాలు పెడుతున్నారని విద్యార్థులు ఈ విషయం తెలుసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణా రెడ్డి అధ్యాపకులు .సురేష్,ఖాసిం పీరా, జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు .బషీర,జైనాభి,మహిబూన్ తదితరులు పాల్గొన్నారు.

swarna sagaram_Swarna sagaram.qxd 9/22/2025 10:44 PM Page 7



# డ్రైనేజీలకు ప్రాధాన్యతిస్తూ-అభివృద్ధి చేస్తాం





## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22**

డ్రైనేజీలకు ప్రాధాన్యత ఇస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి చేయనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.సమస్య పరిష్కారంలో భాగంగా సోమవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శివనగర్ కాలనీ 2 వ వార్డు ప్రాంత ప్రజల ఫిర్యాదు మేరకు చైర్మన్ పర్యటించి ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకోగా ఈ ప్రాంతంలో డ్రైనేజ్ కాలువలు లేకపోవడంతో మురికి నీరుతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నామని వర్షాలు కురిసినప్పుడు ప్రజల అవస్థలు వర్ణాతీతం మురికి నీరు రోడ్లపై ప్రవహించడంతో తీవ్ర అసౌకర్యానికి గురైతున్నాం.డెంగ్యూ మలేరియా విష జ్వరాలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ప్రజలు లిఖితపూర్వకముగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ విన్నవించుకోగా త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి సహకారముతో బడ్జెట్లో ప్రత్యేకంగా నిధులు కేటాయించి డ్రైనేజ్ కాలువలు నిర్మాణానికి చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.కనిగిరి మున్సిపాలిటీని అభివృద్ధి చేయుటకు ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు.

# మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యం





## చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

**కనిగిరి స్వర్ణసాగరం సెప్టెంబర్ 22**

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుందని తద్వారా రాష్ట్రం బాగుంటుందని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని చింతల పాలెం నందు ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ ఆరోగ్య శిభిరానికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం కొరకు స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు.మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఫణి కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17 అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ ఆరోగ్య సిబ్బంది,ఎ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్స్ టీడీపీ పట్టణ రైతు అధ్యక్షుడు యం. బ్రహ్మ రెడ్డి,యం.శ్రీనివాసుల రెడ్డి, రమణా రెడ్డి,బి.ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సేవా కార్యక్రమాలు





**బుచ్చిరెడ్డిపాలెం స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి వరకు సేవా పక్షోత్సవాల పేరుతో సేవా కార్యక్రమం చేయమని జాతీయ పార్టీ సూచన ఇవ్వడం జరిగింది బుచ్చిరెడ్డిపాలెం భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో బుచ్చిరెడ్డిపాలెం అర్బన్ ఏరియాలోని రామచంద్రపురం గ్రామంలో వీధులు చిమ్మి,మురికి కాలువలో చెత్తను తీసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రామచంద్రపురం ఏరియాలో చెట్లు నాటినాము. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి అర్బన్ ఇన్చార్జి మారుబోయిన శ్రీనివాసులు పాల్గొని తన సందేశం వినిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసా శ్రీనివాసులు, బిజెపి జిల్లా కార్యదర్శి ఆలూరు నాగవేణి, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్ బాబు, అర్బన్ ప్రధాన కార్యదర్శి గోలి సురేంద్ర, సీనియర్ నాయకులు కొప్పోలు మస్తానయ్య, మాచవరం శ్రీనివాసులు, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి సోమ లక్ష్మయ్య, అర్బన్ కార్యదర్శులు గుంజి సుధాకర్, బొందిలి శాలిని రాణి, కాసా వెంకట్ నాగార్జున, అర్బన్ గిరిజన మోర్చా అధ్యక్షులు ఈగ శ్రీనివాసులు,నాయకులు చేబ్రోలు మోహన్,ఎరుకల రవిచంద్ర, అమాస వాసు, పామూరు శ్రీనివాసులు, పిల్లి మెట్ల తిరుపాలు కత్తి రంగయ్య, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# యానాదుల పొలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్.



**స్వర్ణ సాగరం బుచ్చినాయుడు కండ్రిగ.**

తిరుపతి జిల్లా, బి ఎన్ కండ్రిగ మండలం,కననం బీడు గ్రామ సర్వేనెంబర్ 259/1లో రెండు ఎకరాల భూమి యానాది మహిళ అయినా తుపాకుల మంగమ్మకుచెందిన భూమిని అగ్రకులస్తులైన జలగం సంధ్యారాణి నాయుడు మరియు సముద్రాల రవి నాయుడు ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్నారు.ఈ విషయంపై బుచ్చినాయుడు కండ్రిగ, తాసిల్దారు కార్యాలయం లో సోమవారం ఉదయం డిప్యూటీ తాసిల్దారు నాగరాజు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.పై కార్యక్రమం పై యానాదుల సంక్షేమ సంఘం, తిరుపతి జిల్లా అధ్యక్షులు, తలపల చెంచు మల్లికార్జునరావు మాట్లాడుతూ యానాదుల పొలాన్ని ఆక్రమించుకొని దౌర్జన్యం చేస్తున్న జలగం సంధ్యారాణి నాయుడు మరియు సముద్రాల రవి నాయుడు పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి యానాదుల యొక్క పొలాన్ని వాళ్లకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ నాగరాజు తాసిల్దార్ శ్రీదేవి ప్రస్తుతం లేదని ఆమెతో మాట్లాడి న్యాయం చేస్తామని యానాది సంఘం నాయకులకు చెప్పారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా చైర్మన్, అత్తూరు చెంగల్రాయులు , జిల్లా అధ్యక్షురాలు, ఎలుగోటి రేవతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇండ్ల మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి, తిరుపతి రాములమ్మ, ఉపాధ్యక్షురాలు పనబాకుల కల్పన, పొలం బాధితులు తుపాకుల మంగమ్మ, రమేష్, ఇతర గిరిజనులు పాల్గొన్నారు.

# అనుమానస్పద హత్య పై కేసు నమోదు.

**స్వర్ణ సాగరం (నాయుడుపేట) సెప్టెంబర్ 22.**

నాయుడుపేట టౌన్, రామకృష్ణాపురం నందు నివాసం ఉంటున్న షేక్ జునేత్, మహమ్మద్ ఇస్లాం, వయస్సు 22 సంవత్సరాలు అను అతను చెడు వ్యసనాలుగా, జులాయి గా తిరుగుతున్నట్లు ఈ క్రమంలో తేదీ 14. 9. 2025 న అమరావతి హెూటల్ దగ్గర లిక్కర్ తీసుకొని అందులో గడ్డి మందు కలుపుకొని తాగినట్లు అంతట అతని హాస్పిటల్ నందు చేర్పించినట్లు ఈ క్రమంలో తేదీ 22.09.2025న చెన్నై హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ చనిపోయినట్లు మృతుడు మామ పకృద్ధిన్ ఇచ్చిన రిపోర్టుపై కేసు నమోదు చేయడమైనది.

# బంగారుపాళ్యం మండల కేంద్రంలో రేపు మహిళల సౌకర్యం కోసం మరుగుదొడ్లు ప్రారంభం




**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం. సెప్టెంబర్ 22**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలో ప్రయాణికులకు మండల ప్రజలు కు మరుగుదొడ్లు లేక చాలా ఏళ్లుగామహిళ లు ఇబ్బందులు పడుతుండేవారు గతం లో జంబువారిపల్లి పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరుగుదొడ్లు నిర్మించినప్పటికి ప్రారంబానికి నోచుకోక అలాగే ఉండిపోయింది మహిళలు ప్రజల ఇబ్బందులు తెలుసుకున్న కూటమి నాయకులు బుధవారం బంగారుపాళ్యం మాజీ మండల టిడిపి అధ్యక్షులు ఎన్.పి జయప్రకాష్ నాయుడు,మండల కన్వీనర్ ఎన్.పి ధరణి ఆదేశాలతో మహిళ లు మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారు.బుధవారం స్థానిక టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మరుగుదొడ్లు ప్రారంబించడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ అమర,ఉప సర్పంచ్ కమలనాథ్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి కె.మంజునాథ్ లు తెలిపారు

# చేతన్ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి.



**తవణంపల్లె స్వర్ణసాగరం సెప్టెంబర్-22**

తవణంపల్లె మండలానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాంధీ బాబు కుమారుడు జి చేతన్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మృతదేహానికి వైస్సార్సీపీ పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పుతాలపట్టు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, పూతలపట్టు నియోజకవర్గ నాయకులు, చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ విజయనంద రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి మాట్లాడుతూ %-% "గాంధీ బాబు కుటుంబం పార్టీకి ఎంతో సేవలు అందించింది. ట్టన కుమారుని మరణం తీవ్ర విషాదకరం" అని అన్నారు. ఈ కష్టకాలంలో వైస్సార్సీపీ పార్టీ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాణిపాక స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం

## టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడుకి విరాళం అందజేస్తున్న దాత

**కాణిపాకం,సెప్టెంబర్ 22 స్వర్ణ సాగరం**



కాణిపాకం స్వామివారి నిత్య అన్నదానం కి విరాళం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదా నానికి విరాళం 1,00,116 రూపా యలు (చెక్కు) దాత అనిల్ రెడ్డి , బెంగ ళూరు వాస్తవ్యులు, ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడుకి అందజేశారు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులచే ఆశీర్వాదం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ




**కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22**

కనిగిరి మండలం ఏ బి ఆర్ కాలేజ్ రోడ్డు సీయోను పురము సీయోను ప్రార్థన మందిరం సంఘ విశ్వాసులకు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీచేయడమైనది.

సీయోను ప్రార్థన మందిరం సంఘకాపరి పాస్టర్ రోజెస్ నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణం ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆత్మకూరు వారిని చర్చి నందు పేదవారు ఉన్నారని నిత్యవసర సరుకులు పంపిణీ అవసరంగా ఉన్నది ఇవ్వవలసిందిగా కోరినారు.వారి కోరిక మేరకు నిత్యవసర సరుకులు పంపిణీ పి ఎడ్వర్డ్ పంపిణీ చేయడమైనది.ఈ కార్యక్రమంలో సంఘ కాపరి పాస్టర్ ఇర్మియ పాస్టర్ జయ రావు పాస్టర్ ప్రసాద్ పాస్టర్ సుందరం బ్రదర్ రవి పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ కోళ్ల ఫారాలు నిర్మాణం,పై స్మశానం భూమి ఫిర్యాదు చేసిన గ్రామస్థులు





కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22

కనిగిరి మండలం తుమ్మగుంట పంచాయతీ పరిధిలో శ్రీరంగాపురం గ్రామానికి సమీపంలో (సర్వే నెం.220), ప్రభుత్వ భూమిలో అక్రమంగా కోళ్ల ఫారం నిర్మాణం జరుగుతుంది.ఈ ఫారాలు గ్రామానికి కేవలం150 మీటర్ల దూరంలో ఉండటంతో గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి, తహసీల్దార్ రవి శంకర్ కిగ్రామ ప్రజలు స్మశానం భూమి ఆక్రమణ పై అర్జీ ఇవ్వడం జరిగినది.సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్థామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలడుగు నాగేశ్వరరావు, తుపాకుల యోగయ్యా,నారా బోయిన కొండయ్య, నారా బోయిన వెంకటయ్య, కామనబోయిన రోశయ్య, బత్తుల చిన్న పుల్లయ్య, బత్తుల మాలకొండయ్య, బత్తుల బాల కొండయ్య, బత్తుల లక్ష్మయ్య, కొండరాజు తిరుపతయ్య, మాసి పోగు చిన్నయ్య, బోనగిరి రత్తమ్మ, మర్రి లక్ష్మీదేవి, ఇళ్ల గోవింద, బత్తుల పెద్ద పుల్లయ్య, గూడూరి ఇరిమియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఏ.ఈ అనంతరావును మర్యాదపూర్వకంగా కలిసిన షేక్ జలీల్ అహ్మద్



కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 22

కోట మండలం కోటలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఏ.ఈ అనంతరావు ను సోమవారం తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,కోట ఎంపిటిసి లు దారా శంషుద్దీన్,దారా సురేష్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ కోటలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని,రానున్న వర్షాకాలమును దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజల సౌకర్యార్థం ముందస్తు చర్యలు తీసుకోవాలని జలీల్ అహ్మద్ ఏ.ఈ అనంతరావు ను కోరారు.ఈ నేపథ్యంలో కోటలోని విద్యుత్ సమస్యలు ఏమైనా ఉన్నా తమ సిబ్బంది చేత పరిష్కరిస్తానని తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కి అభినందనలు తెలిపిన తోట రవి

కొయ్యలగూడెం స్వర్ణ సాగరం



కొయ్యలగూడెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట రవి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించబడిన బిజెపి నాయకులు మోడిపల్లి నాగు ని శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం తో అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గానైజింగ్ సెక్రటరీ గంగిరెడ్ల మేఘాల దేవి మరియు కొయ్యలగూడెం పట్టణ కార్యదర్శిలు మేడిన కన్నయ్య ,చవ్వా రాము , జనసేన పార్టీ సీనియర్ నాయకులు నక్కా బాబి, ఆమెన్ రాజు, వంశీ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అమరా హాస్పిటల్ లో పుట్టిన రోజు కేక్ కట్ చేసిన డాక్టర్ గౌరీనేని రమాదేవి

రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22





అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరీనేని రమాదేవి 61వ పుట్టినరోజు వేడుకలను అమర హాస్పిటల్ ఆవరణ నందు సాయంత్రం వేళ వైద్యులు సహచరుల మధ్య ఘనంగా నిర్వహించారు. చైర్మన్ గౌరినేని ప్రసాద్ దగ్గరుండి కేక్ కటింగ్ చేయించారు. గల్లా రామచంద్ర నాయుడు, గల్లా అరుణ కుమారి తమ ఆశీస్సులను అందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో భాగ్యలక్ష్మి, పిఆర్ఓ మునినాదం, వైద్యులు వరుణ్, శాలిని, రవికుమార్, అనుపమ, వెంకట శివ కృష్ణ మునికృష్ణ విజయేంద్ర రెడ్డి, శివ పార్వతి, దివ్య, షహీర్, సరస్వతి, సురేష్, శరత్, శ్రీధర్, విజయ్, హేమ కుమార్, తదితరులు పాల్గొని రమాదేవి కి తన సన్మానం చేసి పూల బొకేలు ఇచ్చి, సాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అక్రమ గ్రావెల్ మాఫియా తో కుమ్మక్కైన రెవెన్యూ ..మైనింగ్ అధికారులు.?

ప్రజా వినతి లను పట్టించుకోకుండా అనుమతులా....

సిపి ఐ నాయకులతో కలిసి స్థానికులు నిరసన

గ్రావెల్ తరలింపు ఆపా లని..

తాసిల్దార్ అరుణ కుమారి ఆదేశం

లీజును రద్దు చేయకపోతే..నిరంతర దీక్ష కు సిద్ధం..

సిపిఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు



శ్రీ రంగ రాజపురం: స్వర్ణ సాగరం: సెప్టెంబర్ (23))

గత సంవత్సరం కాలంగా పాల సముద్రం చుట్టూ ఉన్న అటవీ ప్రాంతంలో ,అటవీ భూముల్లో తమిళ గ్రావెల్ మాఫియా దండుకు పోతున్నా... సంబంధిత రెవెన్యూ, మైన్స్ అధికారులు, నిమ్మకు నీరెత్తనట్లు తమ ఇష్టాను సారంగా జీవోలు ఇస్తూ.. స్థానిక ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని సిపిఐ చిత్తూరు జిల్లా అధ్యక్షులు నాగరాజు తీవ్ర అసహనం వ్యర్థం చేశారు. సోమవారం మండలంలోని తమిళనాడు సరిహద్దు ప్రాంతం వన దుర్గాపురం పంచాయతీ, అటవీ భూముల్లో జరుగుతున్న అక్రమ గ్రావెల్ రవాణా లను అడ్డగించి నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నేతలతో పాటు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రాజేంద్రన్, సీనియర్ నాయకుడు వాసు నాయుడు తదితరులు అక్రమ గ్రావెల్ మాఫియా అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రావెల్ అక్రమ రవాణా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఒక మచ్చ లాంటిదని,




అంతేకాకుండా గ్రావెల్ తమిళనాడు తరలిపోతున్న నేపథ్యంలో ఆర్థికంగా చాలా నష్టం చేకూరు తుందన్నారు. తమిళనాడుకు చెందిన కొందరు వ్య క్తులు తమ సారంగా వ్యవహరిస్తూ టిడిపి పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని పోయాయారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పోతుంటే, ఎర్ర జెండా పార్టీలు అడ్డుకొని ప్రజల పక్షాన నిలబడతాయని హెచ్చరించారు. వెంటనే మైనింగ్ గ్రావెల్ మాఫియా లీజు రద్దుచేసి, ప్రజల పక్షాన, ప్రజల ఇనతులను కలెక్టర్ పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలన్నారు. అలాకాని పక్షంలో ఈనెల 25 కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రావెల్ అక్రమ రవాణాను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

ప్రజా సమస్యలను ఉన్నత తాధికారులదృష్టికి తీసుకెళ్తా..తాసిల్దార్ అరుణ కుమారి

వనదుర్గాపురం పంచాయతీలలో గ్రావెల్ త్రవ్వకా లకు అనుమతులు మంజూర అయిందన్నారు. ప్రజల వినతల మేరకు తక్షణమే గ్రావెల్ త్రవ్వకాలను నిలిపివేయాలని ఆదేశి ంచారు. తదుప రి ఉత్తర్వులు వచ్చేంతవరకు త్రవ్వకాలు జరిపితే, అక్రమ మైనింగ్ కింద సీజ్ చేయడం జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు ,స్థానికులు నేతలు, సిపిఐ, సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు, వ్యాపారులకు కూడా ప్రయోజనం

– ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు స్వర్ణ సాగరం



గత 11 ఏళ్లలో ఎన్నో సాహసోపేతమైన సంస్కరణలు తీసుకువచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన జీఎస్టీ శ్లాబుల మార్పు దేశ ఆర్థిక రంగంలోనే కీలక సంస్కరణగా నిలుస్తుందన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, నేటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వచ్చిన సందర్భంగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గతంలో ఉన్న నాలుగు శ్లాబుల విధానాన్ని మార్చి, 28%, 12%హౌశ్లాబ్ లను పూర్తిగా ఎత్తివేస్తూ 5%, 18% శ్లాబులు మాత్రమే ఉండేట్లు తీసుకువచ్చిన సంస్కరణలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ఎంపీ చెప్పారుపాలు, పాల ఉత్పత్తులపై జీఎస్టీను పూర్తిగా తీసివేయడం, 12 శాతం పన్ను పరిధిలో ఉన్న 99 శాతం వస్తువులు జీరో శాతానికి తగ్గించడం, షాంపూ, టూత్‌పేస్ట్, తలనూనెలు, సబ్బులు, నెయ్యి, వంటపాత్రలు వంటి అనేక నిత్యావసర వస్తువులపై పన్ను 5 శాతానికి తగ్గించడం ప్రజలకు నిజమైన పండుగేనన్నారు. ముఖ్యంగా వ్యవసాయ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో పన్నులు తగ్గడం ప్రజలకు మేలు చేసే అంశం. అలాగే కార్లు, ఏసీలు, ఫ్రిజ్ లపై జీఎస్టీ 28% నుంచి 18% కి తగ్గడంతో మధ్యతరగతి ప్రజలకు కూడా ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు2 శ్లాబుల పన్ను విధానం, ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్లు చిన్నవ్యాపారాలకు ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఈ మార్పుల వల్ల కొనుగోళ్లు పెరుగుతాయని, దీంతో డిమాండ్, ఉత్పాదకత పెరిగి, తద్వారా కొత్త ఉద్యోగాలు వస్తాయని, దీనితో వ్యాపారులకు, నిరుద్యోగ యువతకు కూడా ప్రయోజనం కలుగుతుందన్నారు. అన్ని వర్గాల వారికి ఈసారి దసరా, దీపావళి పండుగలు ముందే వచ్చిన సంతోషం కలుగుతోందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్జీఎస్టీ శ్లాబులు తగ్గిస్తూ విప్లవాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అభినందనలు తెలియచేసారు. ఇదే సమయంలో జీఎస్టీ సంస్కరణల వల్ల మన రాష్ట్ర ఖజానాకు దాదాపు రూ. 8 వేల కోట్ల నష్టం కలిగే పరిస్థితి ఏర్పడినా.. పేద ప్రజలు, చిన్న వ్యాపారుల ప్రయోజనం కోసం సంస్కరణలను స్వాగతిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన ఉదార మనస్తత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రజలంతా జీఎస్టీ సంస్కరణలను స్వాగతించి, భారీగా తగ్గిన పన్నుల వల్ల లబ్ధి పొందుతారని ఆశిస్తున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

## డ్రైనేజీలు క్లీనింగ్ చేపించిన కెనమాకులపల్లి సర్పంచ్ ఏవి జయరాం

శాంతిపురం స్వర్ణ సాగరం న్యూస్



శాంతిపురం మండ లంలోని కే జి ఎఫ్ రోడ్ సర్కిల్ ఒక బిజినెస్ ఏరియా అయినందునా రైతు లకుప్రజ లు ఏ వస్తువు కావాలన్నా కేజిఎఫ్ రోడ్డు సర్కిల్ నందుఎ క్కువగా తిరుగుతుంటారు రోడ్డు పక్కనే డ్రైనేజీ ఉన్నందున వాటిపై ఉన్న దోమలు ప్రజల పైన చుట్టు ముట్టి ప్రజలు విష జ్వరాలతో భారీన పడిఅనారోగ్యానికి గురవుతున్నారూ దీన్నిగమనించిన పంచాయతీ సెక్రెటరీ స్వాతికెనమాకు లపల్లి సర్పంచ్ ఏవి జయరాం ప్రజల ఆరోగ్య దృశ్యం డ్రైనేజీను క్లీన్ చేపించారు

## శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు

కాణిపాకం, సెప్టెంబర్ 22 స్వర్ణ సాగరం

కాణిపాకం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. కాణిపాకం సోమవారం శ్రీ కాళికాంబా దేవి దేవస్థా నం నందు దేవి దసరా నవరాత్రి ఉత్సవాలు లొ భాగంగా అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు, అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ధూప దీప నైవేద్యాలను సమర్పించి అమ్మవారికి హారతులు పట్టి వైభవంగా పూజ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాణిపాకం పంచాయతీ సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, పంచాయతీ ప్రజలు పరిసర ప్రాంత గ్రామస్తులు తదితరులు అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఎ.పి. స్టేట్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా రఫీ

ఆల్ ఇండియా అధ్యక్షులు

డాక్టర్ కాణిపాకం మురళి కృతజ్ఞతలు






రేణిగుంట స్వర్ణ సాగరం సెప్టెంబర్ 22

ఇండియన్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ సెల్ ఎ.పి.స్టేట్ మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడుగా తిరుపతి టిడిపి మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ ఎన్నికయ్యారు. ఇండియన్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ సెల్ రాష్ట్ర కార్యాలయం నందు ఆల్ ఇండియా అధ్యక్షులు మురళి ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కమిటీలో ఎ.పి.స్టేట్ మైనారిటీ నూతన అధ్యక్షులుగా షేక్ మహ్మద్ రఫీ, నూతన ఎ.పి.స్టేట్ జనరల్ సెక్రటరీగా షేక్ మస్తాన్ ని ఎన్నుకన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అధ్యక్షులు డా.కాణిపాకం మురళి మాట్లాడుతూ ఈ కమిటీలో ఎన్నికైనవారు మానవ హక్కుల గురించి వారు తెలుసుకుని అవగాహన కార్యక్రమములు జరపాలని కోరారు. ఉచిత మెడికల్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు జరిపించాలని సూచించారు. నూతనంగా ఏపీ స్టేట్ మైనార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నగర జిల్లా కమిటీలు వేసి మానవ హక్కులను ఉపయోగించుకొనుటలో ప్రజలను చైతన్యవంతులను చేస్తామని తెలిపారు. తమకు అవకాశం కల్పించిన ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ కాణిపాకం మురళి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.పి. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంకణాల వినోద్ కుమార్, తిరుపతి నగర ప్రెసిడెంట్ ఎస్. దేవిప్రసాద్ పాల్గొన్నారు.

స్వర్ణసాగరం





## 'నటుడిగా ప్రాణం పోసిన సినిమా': మెగాస్టార్ చిరంజీవి ట్వీట్


సినీ రంగంలో స్టార్ అనే హోదా చాలామందికి వస్తుంది. కానీ ఆ గుర్తింపును కెరీర్ మొత్తం కొనసాగించాలంటే అందరికీ సాధ్యం కాకపోవచ్చు. ఇక ఇండస్ట్రీలో మెగాస్టార్ అనిపించుకునే అదృష్టం కొందరికే ఉంటుంది. మన తెలుగు సినీరంగంలో అలాంటి ఘనత సొంతం చేసుకున్న హీరో ఆయనొక్కరే. మన టాలీవుడ్‌లో ఇప్పటికీ.. ఎప్పటికీ ఆయనే మెగాస్టార్. ఆయనే మన కొణిదెల శివ శంకర వరప్రసాద్ అలియాస్ చిరంజీవి. చిరంజీవి తన కెరీర్ మొదలుపెట్టి 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ చేశారు. 22 సెప్టెంబర్ 1978న ప్రాణం ఖరీదు ?అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యానని ట్వీట్ చేశారు. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి మీ ముందు మెగాస్టార్‌గా నిలబెట్టిందన్నారు. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటానని పోస్ట్ చేశారు. చిరంజీవి తన ట్వీట్‌లో రాస్తూ..'22 సెప్టెంబర్ 1978 'కొణిదెల శివ శంకర వరప్రసాద్' అనబడే నేను.. ప్రాణం ఖరీదు.. చిత్రం ద్వారా 'చిరంజీవిగా' మీకు పరిచయం అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.. మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా , ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే... అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమే కారణం. ఈ 47 ఏళ్లలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవమర్యాదలు నావీ కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటూ... కృతజ్ఞతలతో మీ చిరంజీవి' అంటూ పోస్ట్ చేశారు. ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

## ప్రేమలో ఉన్నందుకు తగిన శాస్తి.. హీరోయిన్ ఆవేదన




రామ్ గోపాల్ వర్మ తీసిన 'వంగవీటి' సినిమాతో హీరోయిన్‌గా పరిచయమైన నైనా గంగూలీ.. తర్వాత కూడా ఆర్జీవీ తీసిన 'డేంజరస్' అనే మూవీలో నటించింది. వీటితో పాటు జోహార్, మళ్లీ మొదలైంది, తగ్గేదే లే తదితర చిత్రాలతోనూ అలరించింది. గతేడాది ఈమె కన్నడలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అయితే తన బాయ్ ఫ్రెండ్ తనని వేధిస్తున్నాడని చెప్పి ఇన్ స్టాలో ఈమె పోస్ట్ పెట్టింది. అయితే ఎవరు ఏంటి అనేది మాత్రం బయటపెట్టలేదు. 'నా వ్యక్తిగత విషయాలు కొన్ని మీకు చెప్పే టైమ్ వచ్చింది. గత మూడేళ్లుగా నేను ఎక్కడా పనిచేయలేదు. దానికి ఓ కారణముంది. కానీ ఇప్పుడు అదెందుకో చెప్పేందుకు మీ ముందుకొచ్చాను. కోల్‌కతాకి చెందిన కొరియోగ్రాఫర్‌తో గత కొన్నేళ్ల నుంచి నేను రిలేషన్‌లో ఉన్నాను. కానీ ప్రేమలో ఉన్నందుకు నాకు తగిన శాస్తి జరిగింది. ప్రతిరోజూ శారీరకంగా, మానసికంగా టార్చర్ అనుభవిస్తున్నాను. ఆర్థిక ఇబ్బందులు కూడా చుట్టుముట్టాయి. అతడి ప్రియుడు త్వరలోనే బయటపెడతాను' అని నైనా గంగూలీ ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది.
కోల్‌కతాలో పుట్టిన నైనా.. మోడలింగ్ చేసింది. అలా రాంగోపాల్ వర్మ దృష్టిలో పడింది. హీరోయిన్‌గా పలు సినిమాలు చేసింది. మరి రిలేషన్?లో ఉండటం వల్ల మూవీస్ చేయకపోవడం, ప్రియుడు వేధింపులు చూస్తుంటే విషయం ఏదో పెద్దగానే ఉన్నట్లు కనిపిస్తుంది. మరి ఆ కొరియోగ్రాఫర్ ఎవరో ఏంటో నైనా చెప్తే అసలు విషయం ఏంటనేది క్లారిటీ రావొచ్చు.

## 'బ్రహ్మానందం' పాపులర్ డైలాగ్‌తో సాంగ్




ప్రియదర్శి నిహారిక ఎన్ఎమ్ కలిసి నటిస్తోన్న కొత్త చిత్రం 'మిత్ర మండలి'. కామెడీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు విజయేందర్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాంగ్‌ను విడుదల చేశారు. 'జంబర్ గింబర్ లాలా' లిరిక్స్‌తో ఉన్న ఈ సాంగ్ అందరినీ మెప్పించేలా ఉంది. శ్రీనువైట్ల తెరకెక్కించిన 'వెంకీ' సినిమాలో గజాలా పాత్రలో బ్రహ్మానందం తన కామెడీతో అదరగొట్టారు. ఆ మూవీలో 'జంబర్ గింబర్ లాలా' అంటూ బ్రహ్మీ పాడే సాంగ్ ఇప్పటికీ సోషల్‌మీడియాలో తెగ వైరలవుతోంది. తాజాగా ఇదే లైన్‌తో ఏకంగా సాంగ్ లో వాడారు. హీరో ప్రియదర్శి, 'మ్యాడ్' ఫేమ్ విష్ణు ఓయ్, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం మిత్ర మండలి. ఆర్.ఆర్. ధృవన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా సిద్ధార్థ్ ఎస్.జె, ఎడిటర్‌గా పీకే వ్యవహరిస్తున్నారు. 'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. ఇది ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించనుంది. అక్టోబర్ 16న ఈ చిత్రం విడుదల కానుంది.




## పవన్ కల్యాణ్ "ఓజీ" తుపాను మొదలైంది..

### ఫైనల్ ట్రైలర్‌తో మాస్ హంగామా !

హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిన్న (సెప్టెంబర్ 21) జరిగిన ఓజీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ అభిమానులకు మరచిపోలేని తీపి జ్ఞాపకాన్ని అందించింది. ఈ ఈవెంట్‌లో ట్రైలర్ రిలీజ్ చేయాలని మేకర్స్ భావించిన పూర్తి వర్క్ కాకపోవడం వలన పోస్ట్ చేయాలని అనుకున్నారు. కాని పవన్ కళ్యాణ్ సూచన మేరకు అప్పటి వరకూ రెడీ అయిన ట్రైలర్‌ను అక్కడే విడుదల చేయడం జరిగింది. ఇక కొద్ది సేపటి క్రితం ఫైనల్ వెర్షన్ "ఓజీ" థియేట్రికల్ ట్రైలర్ విడుదలైంది. ఇది విడుదలవ్వగానే సోషల్ మీడియాను, సినిమా వర్గాలను పూర్తిగా షేక్ చేస్తోంది. దర్శకుడు సుజీత్ ఫుల్ మేకోవర్, తమన్ అదిరే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పవన్ కళ్యాణ్ పవర్‌ఫుల్ డైలాగ్స్, విలన్ లుక్స్ ఈ ట్రైలర్‌ను కొత్త రేంజ్‌కి తీసుకెళ్లాయి. ట్రైలర్‌లో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ అవతారం, స్టైల్ , తమన్ మ్యూజిక్ , రిచ్ విజువల్స్ , క్లాస్ టు మాస్ పాకేజింగ్, చివర్లో పవన్ చెప్పిన "నా కొడకల్లారా..!" పంచ్ డైలాగ్ పూనకాలు తెప్పిస్తున్నాయి. ఈ డైలాగ్ విన్నవెంటనే అభిమానుల్లో గూస్‌బంప్స్ పుట్టించడంతో పాటు, ట్రైలర్‌కు ఊహించని రేంజ్‌లో బజ్ తీసుకొచ్చింది. గతంలో "లాస్ట్ పంచ్ మనదైతే వచ్చే కిక్కే వేరప్ప" లాంటి డైలాగ్ ఎంత హైప్ తీసుకువచ్చిందో, ఇదీ అదే స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.ఏపీ డిప్యూటీ సీఎం పదవి చేపట్టిన తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి ఈ స్థాయి మాస్ యాంగిల్ రావడం అభిమానుల్లో సంబరాలు తెచ్చిపెట్టింది. రాజకీయంగా బిజీగా ఉన్నప్పటికీ, పవన్ తన అభిమానుల కోసం, "ఓజీ" చిత్రాన్ని పట్టుదలగా తీసుకొని పూర్తి చేశాడు. సినిమా పై ఆయన ఉన్న డెడికేషన్ ట్రైలర్‌తో తెలిసిపోతుంది.
ప్రస్తుతం "ఓజీ" ట్రైలర్ ట్రెండింగ్‌లో టాప్‌లో ఉంది. ట్విట్టర్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ప్రతి ప్లాట్‌ఫామ్‌లోనూ "ఓజీ" ట్రైలర్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. చాలామంది ఫ్యాన్స్, సినీ విశ్లేషకులు ఒకే మాట అంటున్నారు .."ఇది తొలిరోజే ?100 కోట్లు రాబట్టే సినిమా!" అని కామెంట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న, విజయదశమి కానుకగా "ఓజీ" గ్రాండ్‌గా థియేటర్లలోకి రానుంది. విడుదలకు ముందే ఈ స్థాయిలో హైప్ ఉండడం సినీ ఇండస్ట్రీకి ఒక పెద్ద విషయమే. "గెట్ రెడీ%" పవన్ కళ్యాణ్ 'ఓజీ'తో తెరపై మాస్ తుఫాన్‌ను ఎవరూ ఆపలేరు అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.